భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
తెలుగు దినపత్రిక
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 90 శనివారం , మే 02 , 2026 , పేజీలు - 12 వెల : 1 /-

# హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్



### తాగునీటి సమస్య రాకుండా చూడాలి
### చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా
### ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు
### హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మే1 :**
రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని మిగతాది 2లో...

## జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు
ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎంఅంగీకారం
జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే1:**
అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
మిగతాది 2లో...




# భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

### 19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు
### హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం

**న్యూఢిల్లీ,మే1:**
పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్బందించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, మిగతాది 2లో...

## నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

పదో తరగతి ఉత్తీర్ణులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్



**విజయవాడ,మే1:**
ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మిగతాది 2లో...

# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది
దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్
డ్రగ్స్ నియంతరణకు మరింత కఠిన చర్యలు
డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం



**హైదరాబాద్,మే1 :**
తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ మిగతాది 2లో...

## పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

పోలీస్ అధికారులకు హైకోర్టు నోటీసులు




**హైదరాబాద్,మే1:**
ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టుధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌కు హైకోర్టు నోటీసులుమిగతాది 2లో...

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు



### ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్టానికి పూర్వ వైభవం
### విద్యుత్ చార్జీలు పెంచలేదు..ఇకముందు పెంచబోం
### కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు

**విజయవాడ,మే1:** రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మిగతాది 2లో...



## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

### ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు
### ఆరుగురు అక్కడిక్కడే మృతి.
### .మరొకరి పరిస్థితి విషయం
మృతులంతా యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ప్రమాదం

**హైదరాబాద్,మే1:**
శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. 2లో...

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం



సిగాచిలో 60 మంది చనిపోతే
దిక్కులేకుండా పోయింది
120మంది ఆటో డ్రైవర్లు
ఆత్మహత్యలకు పాల్పడ్డారు
మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం
బిఆర్ఎస్ పార్టీదే
మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్
ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మే1 :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయీల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక మిగతాది 2లో...

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్ధత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం



ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

(మొదటి పేజీ తరువాయి)

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

# పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. పెండింగ్ చలాన్‌లు ఉంటే వాహనాలు సీజ్ చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టుధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్‌ను చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.

# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

---------------

# నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.

ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్–టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

, ఐఎండి హెచ్చరికల నేపధ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ –2026 ను రూపొందించాయని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ÷–లాన్ –2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ్ర÷ర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్దతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్ధానిక సంస్ధలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్ధలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్–మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సెటైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు.

# ఆమనగల్ వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా మే డే వేడుకలు .. కార్మికులకు సన్మానం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
మే డే సందర్భంగా ఆమనగల్ వ్యవసాయ మార్కెట్‌లో కార్మికుల పట్ల గౌరవాన్ని చాటుతూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ ఆధ్వర్యంలో కార్మికులను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.
ఈ సందర్భంగా మాట్లాడిన గీతా నరసింహ.., వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచే కార్మికుల శ్రమ వల్లే మార్కెట్ కార్యకలాపాలు సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,. కార్మికుల కష్టం సమాజ అభివృద్ధికి మూలస్తంభమని అన్నారు. ప్రభుత్వం మరియు సంస్థలు కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని సూచించారు.మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, నాయకులు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మికులు ఈ సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.
మొత్తం మీద మే డే సందర్భంగా కార్మికుల పట్ల గౌరవం, ఐక్యతను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఘన నివాళి



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణం రాష్ట్రాలకు తీరని లోటుగా మారింది. ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన ఆయనకు వివిధ వర్గాల నాయకులు, ప్రజలు ఘనంగా నివాళులర్పిస్తున్నారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని స్వగృహంలో, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ను పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా స్వర్గీయ భాస్కరరావు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి భావోద్వేగ నివాళులు అర్పించారు.అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ గారికి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జనసేన పార్టీ యాకుత్‌పురా ఇంచార్జ్ సీతారాం నాయక్, ప్రధాన కార్యదర్శి రాథోడ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.భాస్కరరావు గారి రాజకీయ ప్రస్థానం, ప్రజల కోసం చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని నాయకులు కొనియాడారు. ఆయన జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ఆదర్శమని పేర్కొన్నారు.

# జ్యోతి భీమ్ భరత్‌కు మేడే అవార్డు సత్కారం

**- కార్మిక హక్కుల పరిరక్షణలో విశిష్ట సేవలకు గుర్తింపు --**
**భవిష్యత్‌లో మరింత సేవ చేస్తానని జ్యోతి భీమ్ భరత్ వెల్లడి**




**చేవెళ్ల మే 1 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ళ నియోజకవర్గం**
మేడే సందర్భంగా గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు కార్మిక విభాగం గౌరవ అధ్యక్షు రాలు జ్యోతి భీమ్ భరత్కు అవార్డు ప్రదానం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఈ సత్కారం అందజేయబడగా, తెలంగాణ ప్రభుత్వ గౌరవ సలహాదారు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు కూడా పాల్గొన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ భారీ సమావేశానికి ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. ప్రకాష్ గౌడ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్మికుల హక్కులు, సంక్షేమం పై ప్రసంగించారు.ఈ సందర్భంలో జ్యోతి భీమ్ భరత్ చేసిన కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, కార్మికులు--యాజమాన్యాల మధ్య సమస్యల పరిష్కారంలో తీసుకున్న చొరవ, ముఖ్యంగా మహిళా కార్మికుల హక్కుల సాధనలో చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డుతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తనకు ప్రోత్సాహం అందించిన రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు ఆర్. ప్రకాష్ గౌడ్, ఉపాధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి గార్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో కార్మికులు మరియు మహిళల సమస్యలపై మరింతగా అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం మరియు కార్మికుల మధ్య వారధిగా పని చేస్తానని జ్యోతి భీమ్ భరత్ తెలిపారు.

# నూతన సీఐకి ఘన సన్మానం శుభాకాంక్షల వెల్లువ



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** కడ్తాల్ మండలంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సైదిరెడ్డికు స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం నిర్వహించారు. శుక్రవారం సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ సైదిరెడ్డిని శాలువాతో కప్పి, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు న్యాయం చేయడంలో ముందుండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.సీఐ సైదిరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రజల సహకారంతో చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రవి కుమార్, నాయకులు లింగం, బాలురాజ్, సాయికుమార్ తదితరులు పాల్గొని నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రేమ వివాహం చేసుకుని పోలీసులను ఆశ్రయించిన జంటకు సర్పంచ్,ఉప,సర్పంచ్ ఆర్థిక సాయం







**చందంపేట భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**
చందంపేట పోలీస్ స్టేషన్‌లో రూ.10,000 అందజేత, నూతన జీవితానికి అండ ప్రేమించి పెళ్లి చేసుకుని కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందులు ఎదురవుతుండడంతో రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించిన యువ జంట సునీల్ కుమార్ నందిని కు సర్పంచ్ చంద్రమ్మ సాలయ్య మరియు ఉప సర్పంచ్ రాజు అండగా నిలిచారు. గురువారం చందంపేట పోలీస్ స్టేషన్‌లో నూతన దంపతులకు రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.వివరాల్లోకి వెళితే,చందంపేట మండలానికి చెందిన ఓ యువ జంట కొంతకాలంగా ప్రేమించుకుని ఇటీవల పెద్దల అంగీకారం లేకుండానే వివాహం చేసుకున్నారు. అయితే ఇరు కుటుంబాల నుంచి వ్యతిరేకత రావడంతో తమకు రక్షణ కల్పించాలని కోరుతూ చందంపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న సర్పంచ్,ఉప సర్పంచ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని జంటతో మాట్లాడారు. పోలీసుల సమక్షంలో ఇరువురికి కౌన్సెలింగ్ ఇచ్చి, నూతన జీవితం ప్రారంభించేందుకు తక్షణ సాయంగా రూ.10,000 నగదును అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమ్మ సాలయ్య మాట్లాడుతూ, "ప్రేమ వివాహం చేసుకున్న యువతీ యువకులకు గ్రామ పంచాయతీ అండగా ఉంటుంది. ఎవరికీ భయపడకుండా ధైర్యంగా జీవించండి. అని అన్నారు ఉప సర్పంచ్ రాజు మాట్లాడుతూ మీకు ఏదైనా అవసరమైతే మరింత సహకారం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు.అనంతరం చందంపేట ఎస్సై జంటకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్దల్ కొండమల్లెపల్లి కన్వీనర్ మేధరి ప్రసాద్. స్థానిక పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు


# సికింద్రాబాద్‌లో ఆర్థిక రంగానికి కొత్త దిశ గోల్డెన్ ఆర్మ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**సికింద్రాబాద్:** ప్రతి కుటుంబానికి భద్రతే లక్ష్యం -- ఇన్సూరెన్స్ సేవలు ప్రజలకు భరోసా, యువతకు ఉపాధి అవకాశాల విస్తరణసికింద్రాబాద్ జేబీఎస్ మెట్రో స్టేషన్ ఫస్ట్ ఫ్లోర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ ఆర్మ్ ఇన్సూరెన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఆవిష్కరణ సందర్భంగా ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మారుతున్న కాలంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత అత్యవసరమైందని స్పష్టం చేశారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలను కాపాడే బలమైన రక్షణగా ఇన్సూరెన్స్ నిలుస్తుందని, ప్రజలకు నమ్మకమైన సేవలు అందించే సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రజలకు సరైన ఆర్థిక మార్గదర్శకత అందిస్తూ, పారదర్శకంగా సేవలు అందించే సంస్థగా గోల్డెన్ ఆర్మ్ ఎదగాలని ఆకాంక్షించారు. యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తూ, ఆర్థిక రంగంలో కొత్త అవకాశాలకు మార్గం చూపడం సంతోషకరమని తెలిపారు.సంస్థ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత విస్తరణతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ శ్రీధర్, పవన్, రామ్ అంచట, కె.ఎం శ్రీనివాస్, వ్యాపారవేత్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందే అలర్ట్ నాలాల శుభ్రతపై ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కఠిన ఆదేశాలు





**శ్రీనగర్ కాలనీ** ఎల్లారెడ్డిగూడలో పనులపై ప్రత్యక్ష పరిశీలన -- ముంపు సమస్యలకు చెక్ పెట్టే చర్యలు వేగవంతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలా పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. శ్రీనగర్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ స్వయంగా పరిశీలించి అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.నాలాలలో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం, మురుగు వ్యర్థాలను వెంటనే పూర్తిగా తొలగించి నీటి ప్రవాహం ఎటువంటి ఆటంకం లేకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు.ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే, అభివృద్ధి పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మౌలిక వసతుల పరంగా మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీనాయకులు, కార్యకర్తలు, వాసులు పాల్గొన్నారు.

# ఈజీ మనీ" పేరుతో మోసాలు జాగ్రత్తగా లేకపోతే ఖాతాలు ఖాళీ

**- అపరిచితుల మాటలు నమ్మి పెట్టుబడులు పెట్టొద్దు ఆశపడితే నష్టమే**




హైదరాబాద్ :ఈజీగా డబ్బు వస్తుందని ఎవరైనా చెబితే వెంటనే నమ్మకండి. అలాంటి ఆఫర్ల వెనుక ఎక్కువగా మోసపూరిత ఉద్దేశాలే ఉంటాయి. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి ప్రజలను ఆకర్షించడం ప్రస్తుతం జరుగుతున్న మోసాల్లో ప్రధాన పద్ధతి.సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో అనేక మంది తమ కష్టార్జిత డబ్బును కోల్పోతున్నారు. అపరిచిత వ్యక్తులు, సోషల్ మీడియా సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా వచ్చే ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లను పూర్తిగా పరిశీలించకుండా నమ్మడం ప్రమాదకరం.ఎవరైనా తెలియని వ్యక్తి చెప్పిన మాటలతో పెట్టుబడులు పెట్టడం, లింకులు క్లిక్ చేయడం, వ్యక్తిగత బ్యాంక్ వివరాలు పంచుకోవడం పూర్తిగా నివారించాలి. ఇటువంటి మోసాలకు గురైతే మీ ఖాతాలు ఖాళీ కావడం ఖాయం.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నమ్మకమైన సంస్థలు, అధికారిక మార్గాల ద్వారానే పెట్టుబడులు పెట్టాలి. సురక్షితమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం ద్వారానే మీ డబ్బును కాపాడుకోగలుగుతారు.

# మేడే స్ఫూర్తితో పోరాడి 44 కార్మిక చట్టాలను కాపాడుకుందాం: బి. దత్తు నాయక్

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన

మహేశ్వరం నియోజకవర్గంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తుక్కుగూడ, మంకల్ పరిశ్రమల ప్రాంతం, ఫ్యాబ్‌సిటీ, హార్డ్‌వేర్ పార్క్ తదితర ప్రాంతాల్లో ఏఐటియుసి అనుబంధ యూనియన్లు భారీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాయి. కార్మికుల ఐక్యతకు ప్రతీకగా ఎర్రజెండాలు ఎగురవేసి, హక్కుల పరిరక్షణకు సంకల్పబద్ధంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా "ప్రపంచ కార్మికులారా ఏకమవ్వండి... పోరాడితే పోయేది బానిస సంకెళ్లు తప్ప మరేమీ లేదు" అనే నినాదాలతో కార్మికులు తమ పోరాట చరిత్రను గుర్తుచేసుకున్నారు. సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. దత్తు నాయక్ పేర్కొన్నారు.ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము గళ్ల రాజు, పి. దేవేంద్ర గౌడ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బి. దత్తు నాయక్ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ప్రారంభమైన మేడే పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులకు పునాది వేశాయని ఆయన వివరించారు. పని గంటల నియంత్రణ, కనీస



వేతనాలు వంటి మౌలిక హక్కులు కార్మికుల త్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను బలహీనపరుస్తున్నాయని విమర్శించిన ఆయన, వాటిని రద్దు చేసే వరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మేడేను కేవలం ఉత్సవంగా కాకుండా పోరాట దినంగా మలచుకోవాలని, భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.మహేశ్వరం కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. అలాగే వైట్‌క్లిఫ్ యూనియన్, ఆర్ఎంసి యూనియన్, ట్రిప్రేవాలా, జెన్ టెక్నాలజీ, మిసెస్ ఇండియా, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం, ఆటో డ్రైవర్స్, డీసీఎం, ట్రాలీ యూనియన్లు, దేవేందర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల సంఘం తదితర యూనియన్లు కలిసి మొత్తం 18 జెండాలను ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాయి. సిపిఐ ఆధ్వర్యంలో కూడా మహేశ్వరం కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాల్లో ఏఐటియుసి నాయకులు పి. దేవేంద్ర గౌడ్, కొమ్ము గళ్ల రాజు, శ్రీశైలం, బ్రహ్మాచారి, కోటేష్, యాదయ్య, చంద్రశేఖర్, శ్రీరాములు, అనిల్, సాయి, భాస్కర్, రవి, జ్యోతి, సావిత్రి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రాంతంలో టీఆర్ఎస్ బలం పెంచే దిశగా పెద్ద అడుగు



హైదరాబాద్:

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపే పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు బోడ జనార్దన్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో చేరడం దాదాపు ఖరారైంది. శుక్రవారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో ఆయన కీలకంగా భేటీ అయ్యారు.ఈ సమావేశం అనంతరం బోడ జనార్దన్ కీలక ప్రకటన చేశారు. తాను త్వరలోనే తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్‌లో అధికారికంగా చేరనున్నట్లు వెల్లడించారు. సింగరేణి బొగ్గు గనుల లో పార్టీని బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా బలమైన ట్రాక్ రికార్డ్ ఉన్న బోడ జనార్దన్, మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అంతేకాకుండా ఎన్.టి. రామారావు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహించారు.టీఆర్ఎస్‌లో ఆయన చేరికతో సింగరేణి ప్రాంత రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# తెలంగాణ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సి.వి. ఆనంద్ సేవ, భద్రతకు కట్టుబాటు





**- నిబద్ధత, నిజాయితీతో ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం**

హైదరాబాద్ : తన మొత్తం సేవా కాలంలో అనేక వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొని, అమూల్యమైన అనుభవాలను సంపాదించానని సి.వి. ఆనంద్ తెలిపారు.మరింత బాధ్యతతో, వినమ్రతతో కొత్త బాధ్యతను స్వీకరిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.నేను, శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్నాను. చట్టాన్ని కాపాడుతూ, ప్రజల భద్రతను నిర్ధారిస్తూ, నిజాయితీ మరియు నిబద్ధతతో తెలంగాణ ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాను అని స్పష్టం చేశారు.

# కార్మిక గౌరవానికి ప్రతీకగా జెండా ఆవిష్కరణ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**- కార్మిక అమరవీరులకు ఘన నివాళి కార్మికులు, కర్షకులకు సంఘీభావం**





హైదరాబాద్:ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే వేడుకలు హైదరాబాద్‌లో ఉత్సాహభరితంగా జరిగాయి. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమం కార్మిక ఐక్యతను ప్రతిబింబించింది.
ఈ సందర్భంగా టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ జెండాతో పాటు కార్మిక జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులు, కర్షకులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి శ్రమకు గౌరవం తెలిపారు.కార్మిక హక్కుల కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, తెలంగాణ రక్షణ సేన మరియు తెలంగాణ జాగృతి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండలో 'జగన్ డ్యాన్స్ స్టూడియో' వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం






దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వర్ద్య

దేవరకొండ: విద్యార్థులు చదువుతో పాటు లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని దేవరకొండ, సీ ఐ వెంకటరెడ్డి సర్, పేర్కొన్నారు. స్థానిక జగన్ డ్యాన్స్ స్టూడియోలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్టూడియోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెలవుల్లో పిల్లలు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా తమలోని ప్రతిభకు పదును పెట్టుకోవాలని సూచించారు. డ్యాన్స్, వంటి అంశాలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. స్టూడియోలో వెస్ట్రన్, ఫోక్, జుంబా, దండియా వంటి విభాగాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు.పాల్గొన్న అతిథులు:ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింహులు, ఆర్.కె. సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్నా రామకృష్ణ, జర్నలిస్ట్ ముషీని అంజి, కరాటే మాస్టర్ శ్రీను, కౌన్సిలర్ సాయి, డ్యాన్స్ మాస్టర్ క్రాంతి, గుండాల వెంకటేష్ తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్టూడియో నిర్వాహకులు మాస్టర్ జగన్ అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ పోలీస్ బాస్ 'సీవీ ఆనంద్"

హైదరాబాద్, భవిష్యత్ ప్రజాపాలన,సినియర్ జర్నలిస్ట్ వినోద్ కుమార్ :- తెలంగాణ పోలీస్ బాస్ 'సీవీ ఆనంద్" సంస్కరణల సారథికి కీలక బాధ్యతలు తెలంగాణ రాష్ట్ర పోలీస్ దళానికి కొత్త సత్తువనిచ్చేలా, సమర్థుడైన అధికారిగా పేరున్న సీవీ ఆనంద్ గారు మే 1, 2026న డీజీపీగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.1991 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిని ప్రభుత్వం పూర్తిస్థాయి డీజీపీగా నియమించడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.ఈ సందర్భంగా ఈ రోజు డీజీపీ"గా బాధ్యతలు తీసుకున్న"సీవీ ఆనంద్ గారికి మర్యాదపూర్వకంగా కొర్ర తండ"వాసి కోర్ర రామ్ నాయక్, రేసోఫ్ట్ గ్లోబల్ లింక్స్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్,కలిసి కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి "డీజీపీ"గా బాధ్యతలు తీసుకున్న."సీవీ ఆనంద్ గారికి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




# శిశు సంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమాలు - ఏరియా ఆసుపత్రిలో ఉయ్యాల కేంద్రం, బస్‌స్టాండ్‌లో అడాప్షన్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**- 'ఉయ్యాల కార్యక్రమం' కింద క్రెడిల్ రిసెప్షన్ సెంటర్‌ను, ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో అడాప్షన్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు**








దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వర్ద్య

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దేవరకొండ పట్టణంలో గల ప్రసూతి వైద్యశాల (ఏరియా హాస్పిటల్) మరియు ఆర్టీసీ బస్ స్టాండ్ లో అడాప్షన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడం జరిగింది దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి సిడిపిఓ చంద్రకళ ఆధ్వర్యంలో ఉయ్యాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్య అతిథిగా దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి , సిడిపిఓ చంద్రకళ, డీసీపీయు అంజలి మాట్లాడుతూ తల్లిదండ్రులకు భారంగా పెంచ లేని స్థితి అనిపించిన శిశువులను అనారోగ్యం కారణంగా జన్మించిన శిశువులను అలాగే శిశువులకు జన్మనిచ్చి సమాజానికి భయపడి జన్మనిచ్చిన శిశువులను ఎక్కడో చెత్తకుప్పలోను కాలువల్లోనూ పడేస్తూ ఎన్నో శిశు మరణాలకు కారణాలు అవుతున్న సమయం లో అటువంటి అనర్థాలు జరగకుండా అనడమే ఈ ఉయ్యాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అటువంటి శిశువులను ఈ యొక్క ఉయ్యాలలో వేయడం వలన ఆ యొక్క శిశువులను జిల్లా పరిధిలో గల శిశుగృహకు పంపించి ఆ యొక్క శిశువు ఆలనా పాలనను చూసుకోవడం జరుగుచున్నది అలాగే ఎవరికైనా పిల్లలు దత్తత కావాలి అనుకుంటే అట్టి తల్లిదండ్రులకు లీగల్ గా చట్టపరమైన దత్తత ఇవ్వడం జరుగుతుంది కావున ఈ యొక్క విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా అందరూ కృషిచేయాలని వివరించారు .ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ రవి ప్రకాష్ ,జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ అంజలి సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్స్ విజయలక్ష్మి, ఆర్టీసీ డిఎం సూపర్వైజర్ ఏరియా హాస్పిటల్ డాక్టర్ స్. రవి ప్రకాష్ , కృష్ణ , మోతీలాల్ మరియు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని ఇందిరా భవన్ నుండి గౌరవ్ సింగ్ సవానా గర్జన బంజారా సమాజానికి దేశవ్యాప్తంగా 'ఎస్టీ' హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్






**న్యూఢిల్లీ/రాయ్‌పూర్:** దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఇందిరా భవన్‌లో నిర్వహించిన 'ప్రపంచ బంజారా దినోత్సవ' వేడుకల్లో ఛత్తీస్‌గఢ్ యువ నాయకుడు, అఖిల భారత బంజారా మహాసేవా సంఘ్ (యువ) జాతీయ కన్వీనర్ గౌరవ్ సింగ్ సవానా సమాజ హక్కులపై కీలక ప్రకటన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సవానా, బంజారా సమాజాన్ని దేశవ్యాప్తంగా ఒకే విధంగా షెడ్యూల్డ్ తెగ లంబాడీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. జోగీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ సింగ్ సవానా వేదికపై మాట్లాడుతూ, "బంజారా సమాజాన్ని వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు వర్గాలుగా ఓబిసి, ఎస్సి విజెయన్టి ఉంచడం విడ్డూరం. ఈ అసమానతను తొలగించి దేశమంతా బంజారా సమాజాన్ని ఒకే వర్గంలో చేర్చి, వారికి ఎస్టీ (షెడ్యూల్డ్ తెగ) హోదాతో సరైన రిజర్వేషన్ కల్పించాలని మా డిమాండ్" అని అన్నారు. జాతీయ స్థాయిలో ఉద్యమం ప్రారంభం: బంజారా సమాజం ఇక తమ హక్కుల కోసం మౌనంగా ఉండదని సవానా హెచ్చరించారు. జాతీయ కన్వీనర్‌గా తాను దేశవ్యాప్తంగా ఉన్న బంజారా యువతను ఏకం చేసి, ఢిల్లీ వీధుల నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పల్లెపల్లె వరకు ఈ డిమాండ్‌తో పాదయాత్రలు, ఉద్యమాలు చేపడతామని తెలిపారు. రాజ్యాంగపరమైన రక్షణ, రిజర్వేషన్ లేకుండా సమాజ విద్యా, ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. జోగీ గారి విజన్‌ను ముందుకు తీసుకెళ్తున్న సవానా: ఛత్తీస్‌గఢ్‌లో స్వర్గీయ అజిత్ జోగీ గారు ఎప్పుడూ అణగారిన, వెనుకబడిన వర్గాల కోసం పోరాడారని సవానా ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అదే సంకల్పంతో జోగీ యువ మో ర్చా ద్వారా ఛత్తీస్‌గఢ్ బంజారా సమాజానికి, సర్వహారా వరా ్గనికి వారి హక్కులు అందించేందుకు తాను కట్టుబడి ఉన్నానని చెప్పా రు. ఈ సందర్భంగా అఖిల భారత బంజారా మహాసేవా సంఘ్ సీనియర్ పదాధికారులు గౌరవ్ సింగ్ సవానా డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన నాయకత్వంలో జాతీయ స్థాయిలో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

# వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో అగ్రస్థానం సాధించడం గర్వకారణం




**హైదరాబాద్,కోఠి,భవిష్యత్ ప్రజాపాలన,సీనియర్ జర్నలిస్ట్ వినోద్ కుమార్:-** ఇటీవల తెలంగాణలో తొలి మహిళా విశ్వవిద్యాలయంగా ఏర్పడిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ 2026–27లో దేశంలోని మహిళా విశ్వవిద్యాలయాలలో ప్రథమ స్థానం సాధించడం గర్వకారణమని తెలుగు వికాస వేదిక సభ్యులు అన్నారు. ఈ విజయం తెలంగాణ మహిళా ఉన్నత విద్యా రంగానికి గొప్ప మైలురాయి అని, బోధన, పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపక నైపుణ్యం, విద్యార్థుల అభివృద్ధి వంటి వివిధ పారామీటర్లలో అగ్రస్థానం దక్కించుకుందన్నారు. ఈ విజయం తెలంగాణ ప్రభుత్వం మరియు విశ్వవిద్యాలయం పరిపాలనా దక్షతకు నిదర్శనమని వారన్నారు. ఇంతటి ఘనత సాధించిన విశ్వవిద్యాలయ వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ మరియు రిజిస్ట్రార్ విజయలక్ష్మి గారిని తెలుగు భాష వికాస వేదిక సభ్యులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, డాక్టర్ యడవల్లి సైదులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని వారు కొనియాడారు. ఈ ఘనత సాధించడంలో విశ్వవిద్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థినుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ విజయం చాలా స్ఫూర్తిదాయకమని ఇదే స్ఫూర్తిని కొనసాగించి, ముందు తరాల విద్యార్థినులకు మరింత ఉన్నతమైన విద్యను అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ విజయం చాకలి ఐలమ్మ వీరోచిత పోరాట స్ఫూర్తికి నిదర్శనమని వారన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి ఒక స్పష్టమైన ప్రకటన చేశారు. ప్రక్రియను వేగవంతం చేసి జూన్ 2 వ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు శుభవార్త చెప్తామని వెల్లడించారు. వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నండూరి హరీష్



**హైద్రాబాద్** సచివాలయం గ్రౌండ్ ఫ్లోర్లోని తన సమావేశ మందిరంలో 4 సొసైటీల ప్రతినిధులతో మంత్రి భేటి అయ్యారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాలపై చర్చించి మంత్రి నేరుగా సచివాలయం చేరుకున్నారు. ఈ సమావేశంలో మీడియా అకాడెమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంటే ముందు నాలుగు సొసైటీల ప్రతినిధులతో తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్, సమాచార శాఖ కమీషనర్ సమాలోచనలు జరిపారు. ఇండ్ల స్థలాలపై వివిధ సొసైటీల ప్రతినిధుల అభిప్రాయం తీసుకున్నారు. రాజధాని హైదరాబాద్ కు కొంత దూరంలో ఉన్న ప్రాంతాలు (ఫోర్త్ సిటీ) ఐతే 300 ల గజాల స్థలం, నగరానికి దగ్గరపట్ల ఉన్న ప్రాంతాలలో ఐతే 1600 ల చదరపు అడుగుల ఫ్లాట్ ఇచ్చే విధంగా ఏకాభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఒకే చోట పెద్ద మొత్తంలో స్థలం అందుబాటులో లేకుంటే హైదరాబాద్ శివారుల్లో నలువైపులా స్థలాలు ఇవ్వాలని సమావేశం అభిప్రాయపడింది. మీటింగ్ కు హాజరైన సొసైటీ ప్రతినిధుల మనోగతాన్ని నమోదు చేసిన సమాచార కమీషనర్ ముకుంద రెడ్డి ఆ వివరాలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, చిరకాలంగా పీటముడి పడి ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఆ దిశలో వడివడిగా అడుగులు వేసి జూన్ 2 వ తేదీ కల్లా సమస్యను ఒక కొలిక్కి తెస్తామని ప్రకటించారు. సభ్యుల సంఖ్య 9 కి మించకుండా సొసైటీల నిర్వాహకులతో ఒక జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఇవాల్టి సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలతో ఒక విజ్ఞాపన పత్రాన్ని రూపొందించి తనకు అందించాలన్నారు. ఆ ప్రతిని తాను స్వయంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఏర్పాటైన వనరుల సమీకరణ ఉప సంఘానికి అందజేస్తానని చెప్పారు. సబ్ కమిటీ ఆమోదముద్ర వేసిన తరవాత అందరం కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు వెళ్దామనీ, స్థలాల కేటాయింపు ఫైల్ పై ఆయనతో సంతకం చేయించి ప్రక్రియను ముగిద్దామని తెలిపారు. జవహర్ లాల్ జర్నలిస్ట్ సొసైటీ ప్రతినిధులతో మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత, గత ప్రభుత్వం ఆ సొసైటీకి కేటాయించిన భూములు రద్దైపోయినట్లే అని తేల్చి చెప్పారు. జేఎన్జే సభ్యులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ ప్రతిపాద నలతో తమ దగ్గరకు రావాలని మంత్రి వాళ్లకు సూచించారు. నిజాంపేట్, పెట్ బషీరాబాద్ లలో కనీసం ఒక్క స్థలాన్ని ఐనా తమకు ఇవ్వాలని జేఎన్జే ప్రతినిధులలో ఒకరు మంత్రిని కోరారు. అందుకు బదులుగా, "ఇది వ్యాపారం కాదనీ, బేరసారాలు కుద రవనీ, కోర్టు తీర్పు అమలే శిరోధార్యం" అని మంత్రి ఖరాఖ ండిగా చెప్పారు. ఆ తరువాత సచివాలయంలోనే హుటాహుటిన సమావేశమైన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, జేఎన్జే సొసైటీ జనరల్ బాడీ భేటీ నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం సాధించి త్వరలోనే మంత్రికి నివేదించనున్నారు. ఇదిలా ఉంటే, యుద్ధప్రాతిపదికన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తానూ, సమాచార కమీషనర్ ఇద్దరం నిరంతరం జేఏసీ సభ్యులకు అందుబాటులో ఉంటామని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాంబర్ మీటింగ్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రజా సంబంధాల ముఖ్య అధికారి గుర్రం మల్సూర్ కూడా పాల్గొన్నారు.

# అంకిత భావం సేవలకు చిరస్థాయి గుర్తింపు




**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**

విధి నిర్వహణలో చూపిన అంకితభావం సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం లభించే విశ్రాంత సమయాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగిస్తే సేవలకు మరింత విలువ పెంపొందుతుందని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆప్తాలమిక్ అధికారి గా విధులు నిర్వహించిన వీరమల్ల వెంకటస్వామి శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని వెంకటస్వామిని శాలువాతో ఘనంగా సత్కరించారు. వైద్య సేవలలో ఆయన చూపిన నిబద్ధత, రోగుల పట్ల కనబరిచిన మానవత్వం విశేషమని వక్తలు కొనియాడారు. "సేవే మనిషిని మహోన్నతుడిగా నిలబెడుతుంది... అంకితభావమే ఆ సేవకు శాశ్వత గుర్తింపును తీసుకువస్తుంది" అనే సందేశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వీరమల్ల వెంకటస్వామి తన సేవా కాలంలో ప్రజలకు అందించిన సేవలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా తన అనుభవాన్ని సమాజానికి అంకితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ఆప్యాయతతో, గౌరవంతో సాగింది.

# రామాలయంలో శాస్త్రోక్తంగా శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు...



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్** : జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నాడు నిర్వహించిన సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు శాస్త్రోక్తంగా వేద మంత్ర చరణల మధ్య నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సూక్ష్మంలో మొక్షమార్గం పొందుటకు ప్రతి హిందూ కుటుంబం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని తప్పనిసరిగా ఆచరించాలని సూచించారు. స్వామివారి కృపా కటాక్షాలు పొందుటకు ఉన్నంతలో స్వామివారి వ్రతాలు చేయాలని సూచించారు. వ్రతంలో పాల్గొన్న ప్రతిభక్తుని గోత్రనామాలు తో సంకల్పం చెప్పినట్లు తెలిపారు. అనంతరం వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. పాల్గొన్న భక్తులందరికీ రామాలయం అన్నప్రసాద కమిటీ వారికి సామూహిక అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు అర్థం రవీందర్, టి. మల్లేష్, నేష నారాయణ, గొల్ల రాములు, శివ, ప్రవీణ్, చందు, యాదమ్మ, నిర్మలమ్మ, కిష్టమ్మ, భాగ్యమ్మ, భక్తులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగారం గ్రామంలో విషాదం

**కరెంట్ షాక్‌తో పాడి గేదె మృతి... రైతుల ఆగ్రహం**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**



గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ భాయి తండాకు చెందిన రైతు మునావత్ పాండు వ్యవసాయ పొలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలిన కరెంట్ షాక్ కారణంగా ఆయనకు చెందిన పాడి గేదె మృతి చెందింది. సుమారు రూ. 1.50 లక్షల విలువైన ఆ గేదె మృతి చెందడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. గ్రామస్థులు, రైతులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి కరెంట్ సరఫరా చేయకపోవడం, నియంత్రణ లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ ఎం. దేవేందర్ నాయక్ తీవ్రంగా స్పందిస్తూ విద్యుత్ అధికారుల వైఖరిని ఖండించారు. "రైతుల ప్రాణాధారమైన పశువుల భద్రతపై నిర్లక్ష్యం అసహ్యం. సమయానికి విద్యుత్ సరఫరా, భద్రతా చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం అవుతాయి" అని సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్ అధికారులు, పశువైద్యాధికారులు, వీఆర్ఓ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. దేవేందర్ నాయక్, వార్డు సభ్యులు పద్మాదేవి, మోహన్, ఎస్సై ధనుంజయ్, వీఆర్ఓ శ్రీనివాస్, గ్రామ సెక్యూరిటీ నవీన్ యాదవ్, పశు వైద్యురాలు డాక్టర్ లలిత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. రైతులకు సమయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని, భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# లట్టుపల్లి సప్తయతన ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన.



**బిజినపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** మండలంలోని లట్టుపల్లి గ్రామంలో వెలసిన సప్తయతన ఆలయంలోని శ్రీ చక్రపురవాసిని శ్రీ లలిత దేవి ఆలయంలో శుభముహూర్తంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని భక్తి భరితంగా ఆరాధించారు. ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య కొనసాగగా, మహిళలు ప్రత్యేకంగా పాల్గొని కుంకుమార్చన నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, మధ్యాహ్నం వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ కాకోజు పాండురంగ స్వామి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ మండలం 16వ వార్డులో వీధి దీపాల పనితీరును పరిశీలిస్తున్న కౌన్సిలర్ కేతావత్ రూప్లనాయక్.



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**

పట్టణంలో 16వ వార్డులో శుక్రవారం తెల్లవారుజామున కౌన్సిలర్ కేతావత్ రూప్లనాయక్ వీధి దీపాల పనితీరును పరిశీలించారు. స్థానికులతో కలిసి వీధుల్లో తిరుగుతూ వెలుగుతున్న దీపాలు, మరమ్మతులు అవసరమైన స్తంభాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలకు రాత్రివేళల్లో పొద్దున్నే ఇబ్బంది కలగకుండా లైటింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వార్డు ప్రజలతో కలిసి పలు వీధుల్లో పర్యటించిన ఆయన, ప్రతి స్తంభాన్ని పరిశీలించారు. వెలగని దీపాలను వెంటనే బాగు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజల భద్రత దృష్ట్యా వార్డులో పూర్తిస్థాయి లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కౌన్సిలర్ ఈ సందర్భంగా కోరారు.

## రాష్ట్రంలో మరో భారీ ఆన్‌లైన్ మోసం వెలుగులోకి వచ్చింది?

**- పోలీసులకే చుక్కలు చూపించిన స్థానికులు?**

**- ఒకే మండలంలో దేనికి మోసపోతూనే ఉన్నారు?**





**కొండమల్లేపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**

ఒకే యాప్ ద్వారా లక్షల రూపాయలు పోగొట్టుకుని యువకులు లబోదిబోమంటున్నారు త్వరగా డబ్బు సంపాదించవచ్చంటూ ఆశ చూపి, యాప్ నిర్వాహకులు బురిడీ కొట్టించారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కర్ణాటక పోలీసులకు తండాల్లో చిక్కులు తప్పలేదు.నిందితులను అరెస్ట్ చేసేందుకు తెలంగాణలోని తండాలకు వచ్చిన కర్ణాటక పోలీసులకు స్థానికుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. తండవాసులు పోలీసులకు చుక్కలు చూపించారు. దీంతో చేసేది లేక స్థానిక పోలీసుల సహకారం తీసుకుని, కర్ణాటక పోలీసులు వెనుదిరిగారు. ఈ మోసం వెనుక ఉన్నదెవరు? ఎంతమంది యువకులు బాధితులుగా మారారు? నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలేంటి? పూర్తి వివరాలతో త్వరలోనే మీ ముందుకు వస్తాం.

## మణికొండలో అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది!

**- మణికొండ పుపాలగూడాలోని హర్షిత రెసిడెన్సీలో ఏసీ దగ్ధం కావడంతో ఆందోళన --**

**శ్రీనివాస్ చెనిగిరి అప్రమత్తతతో ప్రమాదం నివారించబడింది!**



ఈరోజు మణికొండ పుపాలగూడా విలేజ్‌లో ఉన్న హర్షిత రెసిడెన్సీలో ఏసీ ఆకస్మికంగా కాలిపోవడం వల్ల కొద్దిసేపు కలకలం ఏర్పడింది. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి గాయాలు జరగలేదు. పరిస్థితిని వెంటనే గమనించి, శ్రీనివాస్ చెనిగిరి గారు ధైర్యంగా ముందుకు వచ్చి, సెల్లార్‌లో ని మెయిన్ కరెంట్ బోర్డ్ ఎంసీబీ స్విచ్చును ఆఫ్ చేసి, అగ్ని ప్రమాదాన్ని అడ్డుకున్నారు.

మణికొండ ప్రజలకు హెచ్చరిక: నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పు! అవసరం లేని సమయాల్లో ఏసీలు, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలను ఆఫ్‌లో ఉంచండి. ఎప్పటికప్పుడు వైరింగ్, ఎంసీబీలను తనిఖీ చేసుకోవడం, అధిక లోడ్ పెట్టడం మానండి. ఏదైనా కాలిన వాసన లేదా స్పార్కింగ్ కనిపిస్తే వెంటనే మెయిన్ పవర్‌ను ఆఫ్ చేయండి. మణికొండలో అప్రమత్తతే ప్రాణ రక్షణ!

# ముస్కిన్ చెరువుపై కబ్జా మాఫియా దౌర్జన్యం పేదలను కవచంగా వాడుతున్న దుండగులు!







చెరువు పరిమితిలో అక్రమ గుడిసెల హడావిడి -- అసలు గేమ్ భూమి దోపిడీ!

మీరు ముందుంటే వాళ్లు వెనకనుంచి చెరువును మింగేస్తున్నారు!" అధికారుల గట్టి హెచ్చరిక

చెత్తతో చెరువును నింపే దారుణ యత్నం -- ప్రకృతిని చంపే కుట్ర బహిర్గతం

పది రోజుల్లో ఖాళీ చేయాలి లేకపోతే కఠిన చర్యలు తప్పవు!

ఆరు నెలలుగా హెచ్చరికలు అయినా కదలని కబ్జాదారుల అహంకారం

భూమి మింగేస్తున్న కబ్జాదారులు -- చెరువు ప్రాణం తీయాలనే పన్నాగం!

ముస్కిన్ చెరువు పరిమితిలో తాత్కాలిక గుడిసెల పేరుతో భారీ కబ్జా కుట్ర జరుగుతోంది. పేదలను ముందుకు నెట్టుకుని అసలు నేరగాళ్లు వెనుక నుంచి చెరువును ఆక్రమించేందుకు పన్నాగాలు పన్నుతున్నారు.

చెత్త, మట్టి, నిర్మాణ వ్యర్థాలతో చెరువును నాశనం చేస్తున్న దుండగులు

చెరువు లోపల చెత్త వేయడం

మట్టి పోసి భూమి రూపాన్ని మార్చడం

ఇంటింటి నుంచి చెత్త తెచ్చి ఇక్కడే పడేయడం

చెత్తను వేరు చేసి మిగతా మురుగును చెరువులో వదిలేయడం

ఈ చర్యల వల్ల చెరువు పూర్తిగా కలుషితం అవుతోంది.

పేదలను కవచంగా పెట్టుకుని భూమి దోపిడీ -- అధికారుల ఆగ్రహం

"మీరు ఇక్కడ ఉంటే... వాళ్లు మీ వెనకాల చెరువును కబ్జా చేస్తున్నారు. మీరే వాళ్లకు రక్షణగా మారుతున్నారు" అని అధికారులు తీవ్రంగా హెచ్చరించారు.

పది రోజుల్లో వెళ్లాలి లేకపోతే కఠిన చర్యలు ఖాయం

గడువు: పది రోజులు

ప్రత్యామ్నాయాలు చూసుకుని వెళ్లాలని సూచన

కబ్జా దందాపై కఠిన చర్యల హెచ్చరిక

ఇంకా సహించం... వెంటనే ఖాళీ చేయాలి" అని అధికారులు స్పష్టం చేశారు.

చెరువు పరిమితిలోనే భారీ భూకబ్జా -- నిజాలు బయటపడ్డాయి

మొత్తం చెరువు పరిమితి -- 52.20 ఎకరాలు

కంపెనీ క్లెయిమ్ -- 18 ఎకరాలు

రైతుల భూమి -- 12 ఎకరాలు

ఇతరుల క్లెయిమ్స్ -- 4.20 ఎకరాలు

మొత్తం 34.20 ఎకరాలు చెరువు పరిధిలోనే ఆక్రమణకు గురయ్యాయి.

ప్రభుత్వ భూమి -- 21 ఎకరాలు

బఫర్ కలిపితే మొత్తం -- 62 ఎకరాలు

కాల్వలు మూసి నీటి ప్రవాహాన్ని అడ్డుకున్న దుర్మార్గం

వరద నీటి కాల్వలను మూసివేత

చెరువులోకి నీరు రాకుండా అడ్డుకోవడం

ఇది ప్రకృతి మీద నేరుగా దాడి!

చెరువును కాపాడిన అధికారులకు స్థానికుల కృతజ్ఞతలు

ఫోటోలు, వీడియోలతో ఫిర్యాదులు

మట్టి పోస్తున్న దృశ్యాలు బయటపెట్టడం

వెంటనే స్పందించిన అధికారులు:

అక్రమ పనులను ఆపివేశారు

చెరువు అభివృద్ధి పనులు ప్రారంభించారు

మా ప్రాణాధారం కాపాడారు" అంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

చివరి హెచ్చరిక చెరువు కబ్జా ఇక అస్సలు సహించం!

ముస్కిన్ చెరువు:

ప్రజల జీవనాధారం

ప్రకృతికి మూలాధారం

దీన్ని చెత్తకుప్పగా మార్చే వారిపై ఇక యుద్ధమే

# బుద్ధ పూర్ణిమ వేడుకలు వైభవంగా...

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**

కద్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో ధ్యాన మహాసభ బుద్ధ పూర్ణిమ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కద్తాల్‌లోని మహేశ్వర మహా పిరమిడ్‌లో నిర్వహించిన వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడాయి. సాయంత్రం 5 గంటల నుంచి తెల్లవారుజాము వరకు నిరంతరంగా కొనసాగిన ధ్యాన మహాసభలో వెయ్యి మందికి పైగా ధ్యానులు పాల్గొని ఆత్మశాంతిని అనుభవించారు.ధ్యానం, శాంతి, ఆత్మాన్వేషణల సమ్మేళనంగా మారిన ఈ కార్యక్రమంలో "శ్వాస" పుస్తక రచయిత మారెళ్ళ రవి శాస్త్రి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రసంగం చేశారు. శ్వాసపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాలను ఎలా మెరుగుపరుచుకోవచ్చో ఆయన వివరించారు. ధ్యానం మనసుకు ప్రశాంతతను అందించడంతో పాటు మానసిక శక్తిని పెంపొందించి, ఆత్మవిశ్వాసాన్ని బలపరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ధ్యానం అంతర్భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజశేఖర్ , ధూళిపూడి , లక్ష్మీ , డాక్టర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొని నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ ధ్యానానుభూతిలో లీనమై ఆధ్యాత్మిక తృప్తిని పొందారు.

మొత్తంగా ప్రశాంతత, ఆధ్యాత్మికత, సామూహిక ధ్యాన శక్తిని ప్రతిబింబించిన ఈ వేడుకలు "ధ్యానం -- ఆరోగ్యం -- ఆత్మశాంతి" అనే గొప్ప సందేశాన్ని సమాజానికి చాటుతూ ఆదర్శంగా నిలిచాయి.



## మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేకేశవులు గౌడ్

**తెల్కపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థ పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐలి రాష్ట్ర సమితి సభ్యులు లి కేశవులు గౌడు గారు లి పిలుపునిచ్చారు నేడు తెల్కపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన 141 వ మే డే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్రజెండా నీడలో ప్రభుత్వాలపై తెగించి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు సరిగ్గా 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని అని అన్నారు లిసిపిఐ తెల్కపల్లి మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ లి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కార్మికులు ఏకంగా





ఉద్యమించాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని విధానాన్న కండగడుతూ కార్మికులకు నిత్యవసర వస్తువులను అదేవిధంగా ఎర్రజెండా లు ఆవిష్కరణ ఎగరేయడం జరిగింది పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయక కార్యదర్శి నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ లి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశామోని ఆంజనేయులు పెద్దపల్లి సెక్రెటరీ బుగ్గ స్వామి గౌరారం సెక్రెటరీ లక్ష్మణ్ బంగారయ్య లక్ష్మణ్ బిచ్చయ్య రాములు భీముడు కృష్ణయ్య జి శంకర్ దితరులు పాల్గొన్నారు

# మెట్రో విస్తరణకు తొలగిన అడ్డంకులు – రెండో దశ పనులు పరుగులు తీసేనా




**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశకు అడ్డంకులు తొలిగాయి. మొదటి దశ ప్రాజెక్టులో పూర్తిగా వందశాతం ఈక్విటీ వాటాను తెలంగాణ ప్రభుత్వం ఎల్అండ్?టీ సంస్థ నుంచి కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో రెండో దశ మెట్రో పనులకు ఇక్కట్లు పూర్తిగా తొలగినట్లయింది. రెండో దశ పనుల డీపీఆర్?ను తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పంపించి సంవత్సరం దాటింది. అయితే అనుమతులు ఇచ్చేందుకు కేంద్రం కొన్ని షరతులు విధంచింది. ప్రాజెక్టు పనులకు అనుమతి ఇవ్వాలంటే మెట్రో ఆపరేషన్? పరంగా అప్పటి ఎల్?అండ్?టీతో సమన్వయం అవసరమని తెలిపింది. తొలిదశ ప్రాజెక్టును ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎల్?అండ్?టీ సంస్థతో కచ్చితమైన ఒప్పందం కుదుర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మెలిక కారణంగా ఇంతకాలం ప్రాజెక్టు పనులు పట్టాలెక్కలేదు. రెండో దశలో సమన్వయం కోసం కచ్చితమైన ఒప్పందం చేసుకునేందుకు ప్రాజెక్టులో ప్రభుత్వం తో కలిసి పని చేసేందుకు ఎల్అండ్టీ సంస్థ అంగీకరించలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ కేవలం మెట్రోను పూర్తిగా స్వాధీన పరచుకోవడంతో సమాధానం చెప్పినట్లయింది.కేంద్రంపై ఒత్తిడి : తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాలను కేంద్రానికి నివేదించనుంది. తర్వాత వీలైనంత త్వరగా మెట్రో పనులకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయనుంది. హైదరాబాద్ మెట్రో రైలు సెకెండ్ ఫేజ్ 'ఏ' భాగంలో ఐదు లైన్లను రాష్ట్ర ప్రతిపాదించింది. దీనిలో నాలుగు మార్గాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్న మెట్రో లైన్లకు కొనసాగింపుగా ఉండనున్నాయి. ఒకటి మాత్రం కొత్త లైన్. రెండో దశలో ఇవి ప్రతిపాదనలు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్త భాగస్వామ్యంతో విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టు రెండో దశలో ఫేజ్ 'ఏ'లో 76.4 కిలోమీటర్ల నూతన మార్గాన్ని ఐదు కారిడార్లుగా ప్రతిపాదించనున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.4230 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.7,313 కోట్లుగా ఉంది. ఈ ప్రాజెక్టు రుణాల రూపంలో సేకరిస్తున్న మొత్తం రూ.11,693 కోట్లు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.1,033 కోట్లు సేకరించనున్నారు.సెకండ్ ఫేజ్ 'ఏ' మార్గాలు నాగోల్ – శంషాబాద్ విమానాశ్రయం 36.8 కి.మీ రాయదుర్గం – కోకాపేట నియోపోలీసు 11.6 కి.మీఎంజీబీఎస్– చాంద్రాయణగుట్ట 7.5 కి.మీ మియాపూర్ – పటాన్?చెరు 13.4 కి.మీ ఎల్బీనగర్ – హయత్‌నగర్ 7.1 కి.మీ రెండో దశ 'బీ' : ఈ దశలో పూర్తిగా 86.1 కిలోమీటర్ల నూతన మర్గాన్ని నిర్మించాలని నిర్ణయించారు. దీనిని మూడు కారిడార్లలో నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు రూ.19,579 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీనిలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.3,524 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 5,874 కోట్లు. రూ. 9,398 కోట్ల రుణం తీసుకోనున్నారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.783 కోట్లు సేకరించనున్నారు.

సెకండ్ ఫేజ్ 'బీ' మార్గాలుశంషాబాద విమానాశ్రయం – ఫ్యూచర్ సిటీ 39.6 కి.మీజేబీఎస్ – మేడ్చల్ 24.5 కి.మీ జేబీఎస్ – శామీర్?పేట్ 22 కి.మీ నిత్యం నాలుగున్నర లక్షల మంది ప్రయాణికులు : హైదరాబాద్ మెట్రోలో నిత్యం సగటున నాలుగున్నర లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. మెట్రో ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 86 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయి. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ప్రతిపాదిత రెండో దశ నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, ప్రణాళిక, అమలు, సేవల పరంగా సమన్వయం సాధ్యమవుతుంది. భవిష్యత్తులో నగరానికి మరింత సమగ్ర, ప్రయాణికులకు అనుకూలమైన మెట్రోరైలు నెట్‌వర్క్ ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## మేడే రోజు కేటీఆర్ బుద్ధిలేని మాటలు మాట్లాడుతున్నారు



**హైదరాబాద్, మే 1:** మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మేడే రోజు కేటీఆర్ బుద్ధిలేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సందర్భానుసారంగా మాట్లాడటం కేటీఆర్ నేర్చుకోవాలని హితవుపలికారు. మేడే రోజు కార్మికులు, వారి సంక్షేమం గురించి మాట్లాడాలన్నారు. మూడేళ్లయినా ముఖ్యమంత్రి పని చేయడం లేదని కేటీఆర్ అంటున్నారని.. పదేళు పని చేయని సీఎంను ఏమనాలని ప్రశ్నించారు. కేవలం సీఎంపై విమర్శలతోనే పార్టీని నెట్టుకురావాలని అనుకోవడం దౌర్భాగ్యమన్నారు. కార్మికుల కోసం ఏం చట్టాలు చేశామో కూడా కేటీఆర్‌కు తెలియదన్నారు.గిగ్ వర్కర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిన విషయం తెలియదా అని దయాకర్ ప్రశ్నించారు. పదేళ్లలో కార్మిక చట్టాలు, సంక్షేమం గురించి మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ ఎలా స్పందించారో అందరికి తెలుసన్నారు. సీఎంపై హాట్ కామెంట్స్‌తో నిరంతరం మీడియాలో ఉండాలన్న తపన తప్పితే కేటీఆర్‌కు ఇంకో పని లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌కు ఎవరినో ఒకరిని పిలిపించుకుని చిల్లర మల్లర అహంభావపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిల్లర మాటల వల్ల బీఆర్ఎస్ గుండు సున్నా స్థాయికి వచ్చిందన్నారు. సీఎంపై, సీఎం కుటుంబంపై మాట్లాడితే ఉపయోగం ఉండదన్నారు. ప్రజా నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదుగుతున్న తీరు నచ్చకే కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని అద్దంకి దయాకర్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ డీజీపీ నియామకంపై హైకోర్టు




**హైదరాబాద్:** తెలంగాణ పూర్తి స్థాయి డీజీపీ నియామకం అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. సీవీ ఆనంద్‌ను తెలంగాణకు రెగ్యు లర్ డీజీపీగా నియమించినట్లు న్యాయస్థానానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. పూర్తి స్థాయి డీజీపీ నియామకానికి సంబం ధించిన జీవో ప్రతిని కోర్టుకు ఏజీ సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవోని పరిగ ణనలోకి తీసుకోవాలని విన్నవించారు. జీవో కాపీని పరిశీలించిన ధర్మాసనం.. సాను కూలంగా స్పందించింది.గత డీజీపీ బి.శివధర్ రెడ్డి తాత్కాలిక నియామకం చట్టబద్ధమా, కాదా? అనే అంశంపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో శివధర్ రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు విన్న తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు తెలిపింది. కాగా, డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం సుప్రీంకోర్టు గత మార్గదర్శకాలకు అనుగుణంగా లేదని ధనగోపాల్ రావు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. శివధర్ రెడ్డి నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని పిటిషన్ వేశారు. దీంతో ఈ కేసు విచారణ హైకోర్టులో నడుస్తోంది.

## ఫార్మా ల్యాబ్‌లో పేలిన రియాక్టర్ 9 మందికి గాయాలు



**నల్లగొండ, మే1 :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పేరేపల్లి గ్రామశివారులోని నోష్ ఫార్మా ల్యాబ్‌లో(శుక్రవారం) రియాక్టర్ పేలింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. మేడే రోజే ఈ దుర్ఘటన జరగడం కార్మికులలో ఆందోళనను మరింత పెంచింది. పేరేపల్లి గ్రామ శివారులో ఉన్న నోష్ ఫార్మా కంపెనీలోని బ్లాక్–3లో ఈరోజు ఒక్కసారిగా రియాక్టర్ పేలింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బ్లాక్‌లో పని చేస్తున్న 9 మంది కార్మికులు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడిన వారిని తక్షణమే స్థానిక ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులు వేర్వేరు రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులుగా తెలుస్తోంది.ఆందోళన కలిగిస్తున్న వరుస ప్రమాదాలుఈ కంపెనీలో భద్రతా ప్రమాణాలు ఎంతవరకు పాటిస్తున్నారని కార్మిక సంఘాలు, స్థానికులు యజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. 20 రోజుల క్రితమే ఇదే కంపెనీలోని రెండో బ్లాక్‌లో రియాక్టర్ పేలిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. 20 రోజుల వ్యవధి లోనే రెండుసార్లు ఇలాంటి భారీ ప్రమాదాలు జరగడం యాజమాన్యం నిర్లక్ష్యాన్ని, భద్రతా లోపాలను ఎత్తిచూపుతోంది. కార్మికుల కోసం కేటాయించిన మేడే రోజే విధి నిర్వహణలో ఉండి ప్రమాదానికి గురికావడంపై కార్మిక సంఘాలు యజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఫార్మా కంపెనీలలో రియాక్టర్ పేలుళ్లకు కారణాలు సాధారణంగా ఫార్మా కంపెనీల్లో ఇలాంటి ప్రమాదాలు ఈ కారణాల వల్ల జరుగుతుంటాయని సంబంధిత అధికారులు తెలిపారు. రియాక్షన్ సమయంలో ఉష్ణోగ్రత ఎక్కువగా పెరిగితే ఒత్తిడి తట్టుకోలేక రియాక్టర్ పేలే అవకాశాలు ఉంటాయని తెలిపారు. పాతబడిన యంత్రాలు లేదా తుప్పు పట్టిన పైపుల వల్ల గ్యాస్ లీకేజీ జరుగుతుం టాయని చెప్పారు. రసాయనాలను కలిపేటప్పు డు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.కఠిన చర్యలు తీసుకోవాలి..వరుస ప్రమాదాలకు కారణమైన నోష్ ఫార్మాపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే విచారణ జరిపించాలని కార్మిక సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, భారీగా నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నా రు. జిల్లా అధికారులు అన్ని ఫార్మా కంపెనీల్లో 'సేఫ్టీ ఆడిట్' నిర్వహించి, నిబంధనలు పాటించని కంపెనీలను వెంటనే సీజ్ చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి (ప్రాజదీ) అధికారులు ఈ ఘటనపై స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.

# రైతులను వెంటనే ఆదుకోవాలి: సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ



**కరీంనగర్, మే1:** రాష్ట్రంలోని రైతులను వెంటనే ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్నదాతలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుంటే ఆందోళన తప్పదని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు.అన్నదాతల ఆశలు సమాధి చేశారు.. ఆరుగాలం కష్టాన్ని ఆవిరి చేస్తారా? అంటూ రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొంటామని ఇచ్చిన హామీని సమాధి చేశారా? అంటూ ఆయనను సూటిగా ప్రశ్నించారు. మీ కళ్ల ముందే తాలు, తేమ పేరుతో రైతులను నిలువునా ముంచుతున్నా పట్టించుకోరా? అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.మండుటెండల్లో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులు మీకు పట్టవా? అంటూ సీఎంను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. వడ్లకు బోనస్ హామీ అంతా ఉత్తిదేనా? అని నిలదీశారు. గత రబీ సీజన్‌కూ బోనస్ ఎగ్గొట్టారని. ఈ సీజన్‌లో బోనస్‌కు పాతరేసినట్లేనా? అంటూ సీఎం రేవంత్‌పై మండిపడ్డారు.పత్తి పంటకు ఎం.ఎస్.పి(కనీస మద్దతు ధర) ఎగ్గొట్టి రైతులను ముంచారని రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్నకు కేంద్రం ఎం.ఎస్.పి ఇస్తున్నా కొనుగోలు బాధ్యతను విస్మరించి.. దళారులకు కొమ్ముకాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా ఈ రెండున్నరేళ్లలో 5 లక్షలకుపైగా ఎకరాల్లో పంట నష్టం జరిగితే ఏం చేశారం టూ? సీఎం రేవంత్‌ను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. ఎకరాకు రూ.10 వేల చొప్పున రూ.5 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని.. కానీ రూ.260 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుం టారా? అంటూ సీఎం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు.దళారులకు దోచిపెట్టి.. రైతులను రోడ్డున పడేయడమే మీ విధానమా? అంటూ తెలంగాణ ప్రభుత్వ వైఖరిపై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. పౌరసరఫరాల సంస్థను అప్పుల ఊబిలోకి నెడతారా? అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.56 వేల కోట్ల అప్పుతో పౌర సరఫరాల శాఖ కార్పోరేషన్‌ను దివాళా తీయించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ రెండున్నరేళ్లలో ఈ సంస్థను రూ. లక్ష కోట్ల అప్పుల పాలు చేసిందని వివరించారు.వరంగల్ డిక్లరేషన్‌ను పాతి పెట్టేశారు.. రాయపూర్ ఏఐసీసీ రైతు తీర్మానాలకు తిలోదకాలిచ్చారా? అంటూ సీఎంను బండి సంజయ్ ఈ బహిరంగ లేఖ ద్వారా నిలదీశారు. ఈ రబీ సీజన్‌లో రైతుల వేతలపై మీరు ఏనాడైనా సమీక్షించారా?.. రాష్ట్రంలో వడగాల్పులతో జనం అల్లాడుతుంటే మీ విపత్తు నిర్వహణ శాఖ మంత్రి, డిజాస్టర్ మంత్రి నిద్రపోతున్నారా?.. ఎన్నడూ లేనంతగా ప్రస్తుతం ఎండలు మండిపోతుంటే.. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ఏది? ఎక్కడా? అంటూ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా ప్రశ్నలు సంధించారు.కరప్షన్, కలెక్షన్, ల్యాండ్ సెటిల్‌మెంట్లు తప్ప రైతుల కన్నీటి వెతలతో మీకు పని లేదా?.. నమ్మి ఓటేసిన పాపానికి అన్నదాతలను నట్టేట ముంచుతారా?.. రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర పడినా మీలో చలనం లేదా? అంటూ సీఎం రేవంత్‌కు ఈ లేఖ ద్వారా కేంద్ర మంత్రి బండి సంజయ్ చురకలంటించారు.

## ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారం.. డీజీపీకి హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్, మే 1:** ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టుధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. పెండింగ్ చలాన్‌లు ఉంటే వాహనాలు సీజ్ చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు.పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్‌ను లో చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.

## నిజామాబాద్ జిల్లాలో ఒంటిపై డీజిల్ పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ రైతు డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లెలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపు కాస్తున్నా ధాన్యం కొనడం లేదని ఆరోపిస్తూ ఎల్లారెడ్డి పల్లి సర్పంచ్ భర్త మఠంల శేఖర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.గమనించిన పోలీసులు అతడిని అడ్డుకున్నారు. కాగా, గ్రామ రైతులు రోడ్డుపై ధాన్యం పోసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ఆందోళన భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## మెడికల్ సీట్ల పేరిట మోసాలు తల్లిదండ్రులారా జాగ్రత్త



**హైదరాబాద్, మే 1:** నీట్ యూజీ పరీక్ష నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. వైద్య విద్యపై ఉన్న అపారమైన క్రేజ్‌ను పెట్టుబడిగా మార్చుకోవాలని కొందరు మోస గాళ్లు, దళారులు ప్రయత్నిస్తున్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్త వహించాలని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీపీ విన్నవించారు. 'మీ పిల్లలు నీట్‌లో తక్కువ మార్కులు సాధించినా, మేనేజ్‌మెంట్ కోటాలో చాలా తక్కువ ధరకే ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని లేదా ఫిలిప్పీన్స్, కిర్గిజ్‌స్థాన్, కజకిస్థాన్, జార్జియా, చైనా, అర్మేనియా, కరేబియన్ దేశాల్లో అతి తక్కువ ఖర్చుతో వైద్య విద్య పూర్తి చేయవచ్చని ఆకర్షణీయంగా చెప్పి మోసం చేసే ఏజెంట్ల మాటలు నమ్మవద్దు' అని హెచ్చరించారు. గతంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి ముఠాలు అనేక మంది తల్లిదండ్రులను మోసం చేశాయని సీపీ గుర్తుచేశారు. ఎందరో తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోగా, విద్యార్థులు విలువైన సంవత్సరాన్ని కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. విదేశీ వైద్య కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలనుకుంటే.. ఆ కాలేజీకి భారత ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ (చీవీజ) గుర్తింపు ఉందో లేదో అధికారిక వెబ్‌సైట్‌లో తప్పకుండా పరిశీలించాలని.. లేదా స్వయంగా అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలని సూచించారు.అడ్మిషన్ల పేరుతో దళారుల చేతికి నగదు రూపంలో లక్షల రూపాయలు ఇవ్వొద్దని సజ్జనార్ తెలిపారు. ఏ ఫీజులు చెల్లించాల్సి వచ్చినా నేరుగా సంబంధిత యూనివర్సిటీ, కాలేజీ బ్యాంక్ ఖాతాకే చెల్లించాలన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి సాధించిన ఫలితాలను, భవిష్యత్తు కలలను ఈ నకిలీ ఏజెంట్ల చేతుల్లో పెట్టి ఆందోళనకు గురికావద్దని సూచించారు. ఎంబీబీఎస్ సీట్ల పేరుతో ఎవరైనా సంప్రదించినా, డబ్బుల కోసం వేధిస్తున్నా వెంటనే డయల్ 100కి సమాచారం ఇవ్వాలని.. సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. 'మీ పిల్లలను డాక్టర్లుగా చూడాలనే ఆశతో మోసగాళ్ల మాయమాటల ఉచ్చులో పడకండి' సీపీ సజ్జనార్ విన్నవించారు.

# దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీ



**అనకాపల్లి జిల్లా, మే 1:** పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత (శుక్రవారం) పర్యటించారు. కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటవురట్ల మండలం సుంకుపురు గ్రామంలో గంగమ్మ తల్లి పండగ సందర్భంగా అమ్మవారిని అనిత దర్శించుకున్నారు.ఆపై హోం మంత్రి మాట్లాడుతూ... అంకితభావం, కృషితో సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న శ్రామిక సోదర సోదరీమణులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని అన్నారు. రెండోసారి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా తనకు అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పోలిట్‌బ్యూరో సభ్యురాలిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని హోం మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రామచంద్రపురం గ్రామంలో కోటి 16 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో కార్మికులకు భద్రత, భరోసా

**కృష్ణా జిల్లా, మే 1:** టీడీపీ జెండాలోనే కార్మికుల కోసం చక్రం చిహ్నంగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాశ్ అన్నారు. పమిడిముక్కల గ్రామంలో నిర్వహించిన ప్రజా వేదిక సభలో మంత్రి మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ అనేక కంపెనీలను తరమికొట్టారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు ఊచకోతకు గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి పొందుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో కార్మికులు తిండి లేక పస్తులు ఉన్నారని.. వారి జీవితాలను చీకట్లోకి నెట్టారని వ్యాఖ్యానించారు.ఇప్పుడు ఏపీతో పాటు, ఇతర రాష్ట్రాల కార్మికులు రాష్ట్రంలో పనుల కోసం వస్తున్నారని మంత్రి వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ సెంటర్లుగా ఐదు నగరాలను ఎంపిక చేశామని.. వీటిని పదిహేను నగరాలకు విస్తరించాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. కార్మికుల కోసం గుప్పెడు ఇసుక కూడా గత ప్రభుత్వం వేయలేదని మండిపడ్డారు. వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా వారి నిధులు వాడేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో కార్మికుల కష్టాలు తీర్చి, భద్రత, భరోసా ఇచ్చామని వాసంశెట్టి సుభాశ్ తెలిపారు.ఏపీ కోసం ఆలోచన చేసే ఏకైక నేత చంద్రబాబు: వర్ల



కుమార్‌మే డే సందర్భంగా కార్మికులకు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ చరిత్రలో పేదల ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. అమ్మో ఒకటో తేదీ వస్తుందా అనే స్థాయి నుంచి.. హమ్మయ్య ఒకటో తేదీ వస్తుంది అనేలా పేదల జీవితాల్లో పెన్షన్ ద్వారా ఆనందం నింపారని తెలిపారు. గత ఐదేళ్లుగా వైసీపీ ఉండగా.. వ్యవసాయం దండగ అనేలా చేశారని మండిపడ్డారు. నేడు చంద్రన్న ఉండగా చింతేల అని రైతులు గుండెల మీద చేయి వేసుకుని చెబుతున్నారన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో కూటమి ప్రభుత్వం డబ్బులు జమ చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తే కూటమి విజయం చిరస్థాయిగా ఉంటుందన్నా రు. అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకెళ్తున్నామని తెలిపారు. పామర్రు నియోజకవర్గంలో ఉన్న ముఖ్య సమస్యలు పరిష్కరించాలని కోరారు. 24 గంటలూ ప్రజల కోసం, రాష్ట్రం కోసం ఆలోచన చేసే ఏకైక నేత చంద్రబాబు అని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు.

# అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పనులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి కి మరో ముం దడుగు పడింది. గతేడాది ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థపాన చేయగా.. ఇవాళ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణపనుల్ని ప్రారంభించారు. ఏపీ ప్రభుత్వం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి తుళ్లూరు సమీపంలో 21 ఎకరాలు కేటాయించగా.. రూ.750 కోట్లతో, మొదటి దశలో జీ ప్లస్ 9 అంతస్తులతో 500 పడకలతో ఆస్పత్రి నిర్మాణం పనులు ప్రారంభించారు. ఆస్పత్రికి సంబంధించి పర్యావరణ అనుమతులకు లైన్ క్లియర్ కావడంతో పనులు ఇప్పుడు ప్రారంభించారు. ఏపీ ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకొని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పనులు ప్రారంభించినట్లు నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆస్పత్రిని అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన



సౌకర్యాలతో ఆస్పత్రిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాదు హైదరాబాద్ బసవతారకం ఆస్పత్రి స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగాభారీ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 22న జరిగే ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులు, కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తున్నట్లు బాలయ్య ప్రకటించారు.అమరావతిలో బసవతారకం క్యాన్సర్ కేర్ క్యాంపస్‌లో చికిత్సతో పాటుగా వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. స్పెషల్ వింగ్స్, రీసెర్చ్ విభాగాలు కూడా ఏర్పాటు చేయనున్నారు. ఏపీ ప్రజలకు ఈ ఆస్పత్రి ఎంతో ఉపయోగంగా ఉంటుంది.. క్యాన్సర్ ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్ వెళ్లే పని లేదంటున్నారు. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మించడానికి 2014-2019 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం భూమిని కేటాయించింది.. భూమిపూజ కూడా నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూమిని కేటాయించడంతో గతేడాది శంకుస్థాపన చేశారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తన సతీమణి బసవతారకం జ్ఞాపకార్థం 1986లో క్యాన్సర్ ఆస్పత్రిని స్థాపించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఈ ఆస్పత్రి ప్రారంభమైంది.. ఇక్కడ మెడికల్, సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీతో పాటుగా పీడియాట్రిక్ (పిల్లల) క్యాన్సర్ చికిత్స అందిస్తారు. రాష్ట్ర విభజన తర్వాత క్యాన్సర్ ఆస్పత్రిని అమరావతిలో కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.. ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభించారు.


# మే డే వేళ 'అన్నదాత' ఆవేదన.. అప్పుల ఊబిలో దేశానికి వెన్నెముక

**అమరావతి: మే 1:** ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గం తమ హక్కుల కోసం పోరాడిన గౌరవార్థం నేడు 'మే డే' జరుపుకుంటున్నాం. కర్మాగారాల్లో పనిచేసే కార్మికులకు కనీసం పని గంటలు ఉంటాయి. కానీ సమాజానికి అన్నం పెట్టే రైతుల పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా ఉంది. దేశ ప్రజల ఆకలి తీర్చడానికి సమయపాలన లేకుండా, ఎండనకా, వాననకా కఠోరంగా శ్రమిస్తున్న అన్నదాతలు ఇప్పటికీ అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. నిరంతర శ్రమ.. నిత్యం భయం'శ్రమైక జీవన సౌందర్యా నికి సమానమైనది లేనేలేదోయ్' అన్న శ్రీశ్రీ మాటలు రైతుల విషయంలో అక్షర సత్యాలు. అయితే.. ఏటా వారి అప్పులు, ఆత్మహత్యలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. భారతదేశానికి వెన్నెముక వంటి రైతులు నేడు



ప్రమాదంలో ఉన్నారని, వారిని నిర్లక్ష్యం చేస్తే అది ప్రభుత్వాల మనుగడకే ప్రమాదమని 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' డైరెక్టర్ భానుప్రకాశ్ కోగంటి 'ఎక్స్' వేదికగా గణాంకాలతో సహా హెచ్చరించారు.


# కొద్ది రోజుల్లో శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు వేగవంతం



**గుంటూరు, మే1:** నగరంలోని శంకర్ విలాస్ సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జి కోసం చేపట్టిన భూ సేకరణ జులై నాటికి పూర్తి అవుతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. మరో పది రోజుల్లో ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం అవుతాయని చెప్పారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ -3 పనులు వేగవంతం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు.శుక్రవారం గుంటూరులో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు. నార్ల వెంకటేశ్వర రావు ఆడిటోరియం అభివృద్ధికి బిడ్డింగ్ పూర్తయిందన్నారు. వేసవిలో ప్రజల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.కొత్తగా 220 ఈ ఆటోలు గుంటూరు నగర పాలక సంస్థకి రానున్నాయని వివరించారు. దీని ద్వారా నగరంలో చెత్త సేకరణ మరింత సులువు అవుతుందని తెలిపారు. మే నెల చివరి నాటికి నగరంలో డ్రైన్ల నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు.నగరంలో 22 పార్కుల అభివృద్ధికి రూ.7.2 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు. పార్కుల్లో పిల్లలకు ఆట వస్తువులతోపాటు జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నగరంలో వీధి కుక్కల సమస్య అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నెలకు 125 వీధి కుక్కలకు ఆపరేషన్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.

# ప్రజల సంతోషాన్ని చూసి నా కష్టాన్ని మరిచిపోతున్నా

**కృష్ణా జిల్లా:** రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా తొలుత కొన్ని చోట్ల లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బాగున్న నిర్మాణాలు ఎంపిక చేసి అదే విధంగా ప్రాంతా ల్లోనూ లేబర్ అడ్డా నిర్మాణాలు ఏర్పాటు చేస్తావ ని వెల్లడించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అంతకుముందు కార్మికుల సంక్షేమం, నైపుణ్యం పెంపు అంశాల ను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. వివిధ శాఖలను నైపుణ్యం పోర్టల్‌తో ఇంటిగ్రేట్ చేసినట్లు సీఎంకు అధికారులు తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇంటిగ్రేట్ చేసినట్లు వివరించారు. పీ4లో భాగంగా 35 మంది భవన నిర్మాణ కార్మికులకు సీఎం రూ.5 లక్షల ఆర్థికసాయం చేశారు. ప్రజల సంతోషాన్ని చూసి నా కష్టాన్ని మరిచిపోతున్నా: సీఎం చంద్రబాబు (జుం)ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అమరావతిలో నూతన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించే యోచనలో ఉన్నట్లు చెప్పారు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలు, శ్రీసిటీ, తిరుపతి, ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తామని




తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యమని అన్నారు. ఆడబిడ్డలకు 33 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని తేల్చిచెప్పారు. చట్టసభల్లో 33 శాతం మంది మహిళలు ఉంటే సభకే శోభ వస్తుందని అన్నారు. కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా జిల్లాలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. బందర్ పోర్టు పనులు 57 శాతం పూర్తయ్యా యని డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేసి కృష్ణా జిల్లా అభివృద్ధిని నెక్ట్? లెవెల్?కు తీసుకెళ్తామని వెల్లడించారు. భారత్ మాలా ప్రాజెక్టులో భాగంగా మచిలీపట్నం బైపాస్ 6 లైన్లుగా అభివృద్ధి చెందనుందని తెలిపారు. హైదరాబాద్ - మచిలీపట్నం హైవే ఎక్స్ ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయ పడ్డారు.ఎమ్మెల్యేల పనితీరును ప్రజల్నే అడుగుతా: కార్మికుల పిల్లలు పరిశ్రమలు నెలకొల్పాలనే లక్ష్యంతో నైపుణా భివృద్ధిపై దృష్టి సారించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచంలో ఉండే ఆధునిక పనిమ ట్లు నైపుణ్యాభివృద్ధి కేంద్రా లుగా తీర్చిదిద్దుతామ న్నారు. అలానే అత్యాధు నిక పనిముట్లతో తొలిదశలో 15 నగరాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేస్తామని తొలిదశలో ఇవి విజయవంతమైతే మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తామని వెల్లడించారు. ఇకపై ప్రతీ సమావేశంలో ఎమ్మెల్యే పనిఏంరిదించకుంటే ఆ ఎమ్మెల్యేతో తాను ఉండనని హెచ్చరించారు. పామర్రు ఎమ్మెల్యేపై ప్రజా స్పందన బాగుండటంతో వర్ల కుమార్ రాజాను అభినందిస్తున్నానని సీఎం తెలిపారు.రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్‌కు పునర్వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చాం. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నాం. పేదల రుణం తీర్చుకునేందుకు కష్టపడుతున్నాం. టీడీపీ గుర్తులో నాగలి, కార్మికుడు, గుడిసెను ఎన్టీఆర్ ఉంచారు. శుభసూచకానికి గుర్తు పసుపు. ఆ రంగును పార్టీ జెండాలో ఉంచారు. ప్రజల సంతోషాన్ని చూసి నా కష్టాన్ని మరిచిపోతున్నా. పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మట్టుత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు, బాధ్యతగా భావిస్తున్నా. కార్మికుల కోసం లేబర్‌అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్‌అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. -చంద్రబాబు, ముఖ్యమంత్రిగుండెల మీద చేయి వేసుకుని ఆలోచించాలి: అవకాశం కోసం మోసం చేయటం, అవకాశం దక్కితే అందరినీ నాశనం చేయటం గొడ్డలి పార్టీ నాయకుడి నైజమని సీఎం చంద్రబాబు ఆరోపించారు. నేరప్రవృత్తి ఉన్న వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ఇలా అన్నింటినీ నాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడి నిర్మాణం చేసినప్పుడు విధ్వంసం జరిగితే కొన్నింటినీ శాశ్వతంగా కూడా సరిచేయలేమని అన్నారు. ప్రజావేదికను నిర్మిస్తే రెండు గంటల్లో కూల్చేశారని మండిపడ్డారు.

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు శుభవార్త.. మరోసారి రూ.8,097 కోట్లు, వరుసగా రెండో ఏడాది

**విశాఖపట్నం:** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం తీపికబురు చెప్పింది. మరోసారి భారీగా నిధులు కేటాయించి ఆర్థిక సాయం అందించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గతేడాది కేంద్రం స్టీల్‌ప్లాంట్‌కు రూ.11వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీని ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆర్థికసాయంతో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ మరో ట్రాక్‌లో పడడటంతో కార్యకలాపాలను మరింత సుస్థిరం చేసేందుకు మరోసారి రూ.8,097 కోట్లు ఆర్థికసాయం చేయడానికి కేంద్రం సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేరకు కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి రూ.8,097 కోట్లకు సంబంధించిన ఫైల్‌ను క్లియర్‌చేసి ఆర్థికశాఖ ఆమోదం కోసం పంపినట్లు తెలుస్తోంది. కేంద్ర ఆర్థికశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే కేంద్ర కేబినెట్ ముందుకు వెళుతుంది.. అనంతరం ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయనున్నారు.ప్రస్తుతం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ మూడు బ్లాస్ట్‌ఫర్నేస్‌ల ప్రారంభంతో కార్యకలాపాలు ఇబ్బంది లేకుండా కొనసాగుతున్నాయి. స్టీల్ ఉత్పత్తితో పాటు అమ్మకాలు కూడా పెరిగాయని చెబుతున్నారు.




ఈ కార్యకలాపాలు ఇలాగే భవిష్యత్‌లో సుదీర్ఘంగా కొనసాగేందుకు అవసరమైన చేయూత ఇవ్వాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే కేంద్రం రెండోదశ ప్యాకేజీలో భాగంగా రూ.8,097 కోట్లు అందించడానికి సిద్ధమైనట్లు సమాచారం. ఏపీ ప్రభుత్వం కూడా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రంతో సంప్రదింపులు జరిపింది. అందుకే గతేడాది తొలి విడతగా రూ.11,440 కోట్ల ప్యాకేజీ అందిన సంగతి తెలిసిందే. ఈ ఆర్థికసాయంలో ఈక్విటీ రూపంలో రూ.10,300 కోట్లు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలను 7% నాన్ క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల రూపంలో రూ.1,140 కోట్లను సమకూర్చింది. తాజాగా ఈక్విటీ రూపంలో రూ.8,097 కోట్లను సమకూర్చాలని కేంద్ర ఉక్కుశాఖ నిర్ణయించిన ట్లు తెలుస్తోంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఏపీఏడీసీఎల్ (రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ)కు రూ.48.35 కోట్లు విడుదల చేసింది. 2026-27 బడ్జెట్ కేటాయింపుల నుంచి ఈ నిధుల్ని పీఏడీసీఎల్‌కు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ వీజీఎఫ్ (వయబులిటీ గ్యాప్ ఫండ్) చెల్లించేందుకు రూ.15 కోట్లు, ఏపీఏడీసీఎల్ తీసుకున్న రుణాలు చెల్లించేందుకు రూ.33 కోట్లు కేటాయించనున్నారు. ఇతర అభివృద్ధి పనులకు రూ.34.63 లక్షలు వినియోగించేందుకు అనుమతించారు.

# కరెంట్ ఛార్జీలపై చంద్రబాబు కీలక ప్రకటన.

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీపిక బురు వినిపిం చారు. కరెంట్ ఛార్జీల పెంపుపై చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. శుక్రవారం రోజున కృష్ణా జిల్లా పమిడిముక్కలలో చంద్రబాబు పర్యటించారు. పమిడిముక్కలలో జరిగిన పేదల సేవలో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం చంద్ర బాబు మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా కీలక ప్రకటన చేశారు. గత ఎన్నికల సమ యంలో విద్యుత్ ఛార్జీలను పెంచమని హామీ ఇచ్చామని.. వచ్చే ఎన్నికల వరకు ఒక్క పైసా కూడా ఛార్జీలు పెంచమని సీఎం చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా మని.. ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తు న్నామని తెలిపారు. ప్రజలపై అదనపు భారం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ క్రమంలోనే గత వైసీపీ ప్రభుత్వ తీరుపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. వైసీపీ హయాంలో ఏకంగా తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని చంద్రబాబు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం




కారణంగా ప్రజలకు భారంగా మారిన ట్రూఅప్ ఛార్జీల నుంచి ట్రూడౌన్ చేసి ప్రజలకు విముక్తి కలిగించామని చంద్రబాబు వివరించారు. ఏపీలో విద్యుత్ రంగాన్ని గాడినపెట్టడంతో పాటుగా.. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన కరెంట్ అందిస్తున్నామని అన్నారు. వైసీపీ ప్రభుత్వ తీరు కారణంగా విద్యుత్ సంస్థలు నష్టాల్లో కూరుకుపోతే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగం లో సంస్కరణలు తీసుకువస్తున్నామని వివరిం చారు. కరెంట్ ఛార్జీల విషయంలో ప్రజలు ఎవ్వరూ కూడా ఆందోళన చెందాల్సిన పనిలే దన్న చంద్రబాబు.. వచ్చే ఎన్నికల వరకూ కరెం ట్ ఛార్జీల పెంపు ఉండదని హామీ ఇచ్చారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ- ఓటేసిన తెల్లారే కొరడా'- సిలిండర్ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్

**న్యూ ఢిల్లీ :** దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను పెం చిన నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విరుచుకుపడింది కాంగ్రెస్. ప్రధాని నరేంద్ర మోదీని 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ' అంటూ ఎద్దేవా చేసింది. ఏప్రిల్ 29న పోలింగ్ ముగి సిన వెంటనే కేంద్రం వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను పెంచడం ఉద్దేశపూర్వక చర్య అని మండిపడింది. తరచూ సిలిండర్ల ధరలు పెంచుతూ వ్యాపారాన్ని భారంగా మారుస్తుందని దుయ్యబట్టింది. "'ద్రవ్యోల్బణ వీరుడు మోదీ' మరోసారి కొరడా ఝుళిపించారు. మే 1: రూ. 993, ఏప్రిల్ 1: రూ. 218, మార్చి 7: రూ. 115, మార్చి 1: రూ. 31, ఫిబ్రవరి 1: రూ. 50, జనవరి 1: రూ. 111, మొత్తం: రూ. 1,518. అవును, కేవలం 4 నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధర రూ. 1,518 మేర పెరిగింది. ఈ సంవత్సరంలో ఇంకా 8 నెలలు మిగిలే ఉన్నాయి. మోదీ వసూళ్లు కొనసాగుతూనే ఉన్నాయి" అని కాంగ్రెస్ పోస్ట్ చేసింది. ఓటేసిన తెల్లారే కొరడా : మాణికం ఠాగూర్ ఏప్రిల్ 29న పోలింగ్ ముగిసిన వెంటనే కేంద్రం వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను పెంచడం ఉద్దేశపూర్వక చర్య అని కాంగ్రెస్ ఎంపీ



మాణికం ఠాగూర్ మండిపడ్డారు. ఇది యాదృచ్ఛికం కాదని, ఒక పద్ధతి ప్రకారం జరుగుతోందని విమర్శించారు. ఈ ధరల పెరుగుదల రెస్టారెంట్లు, టీ దుకాణాల వంటి చిన్న వ్యాపారాలపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు 'ఆ రూ.7 మాత్రం ఎందుకు వదిలారు' మరోవైపు వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరల పెంపుపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సైతం స్పందించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా సామాన్యులకు 'రోటీ-థాలీ' (రొట్టె పళ్లెం) తరుణంలో ఈ తగ్గింపు చాలా అల్పమని ఎద్దేవా చేశారు. "సిలిండర్లు ఖరీదైనవి కావు. రోటీ-థాలీ ఖరీదైనది అవుతుంది. ఈ విషయం దానిని స్వయంగా కొని తినేవారికి మాత్రమే తెలుసు, ఇతరుల ఇళ్లకు వెళ్లి తినేవారికి లేదా ఇతరుల పళ్లెం నుంచి దొంగిలించేవారికి కాదు. ఒకవేళ వారు సిలిండర్‌ను ఖరీదైనదిగా చేయాలనుకు ంటే, దాని ధరను నేరుగా 1000 రూపాయలు పెంచాల్సింది. 1000 రూపాయల్లో 7 రూపాయలు తగ్గించడం ద్వారా ఈ బీజేపీ వాళ్లు ఎవరికి మేలు చేస్తున్నారు 'ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం'పై బీజేపీ ఎప్పుడు అవిశ్వాస తీర్మానాన్ని తీసుకువస్తుంది?" అని అఖిలేశ్ యాదవ్ అన్నారు. అంతకుముందు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులతో అంతర్జాతీయంగా ఇంధన ధరలు మండిపోతున్న వేళ కమర్షియల్ గ్యాస్ వినియోగదారులకు చమురు సంస్థలు భారీ షాక్ ఇచ్చాయి. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా 993 రూపాయల మేర పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే గృహ వినియోగానికి వాడే డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని అధికారిక వర్గాలు స్పష్టంచేశాయి. ఏటీఎఫ్ ధరలు పెంపుఅటు అంతర్జాతీయ విమానయాన సంస్థల కోసం ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) లేదా జెట్ ఇంధనం ధరను శుక్రవారం 5 శాతం పెంచింది. ఇది వరుసగా రెండో నెల పెరుగుదల. ప్రభుత్వ రంగ చమురు సంస్థల ప్రకారం, భారత్?లో అత్యంత రద్దీగా ఉండే దిల్లీ విమానాశ్రయంలో ఏటీఎఫ్ ధరలు కిలోలీటరుకు 76.55 డాలర్లు లేదా 5.33 శాతం పెరిగి 1511.86 డాలర్లకు చేరాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్‌తోపాటు దేశీయ విమానయాన సంస్థలకు ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్-రూఖీ ధరల్లోనూ ఎలాంటి మార్పు లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా పెరిగిన భారాన్ని తామే భరిస్తున్నట్లు తెలిపింది. అటు డీజిల్ ఎగుమతులపై విండ్‌ఫాల్ పన్నును కేంద్ర ప్రభుత్వం లీటరుకు 23 రూపాయలకు తగ్గించింది. అలాగే, విమానయాన ఇంధనం అయిన ఏటీఎఫ్ ఎగుమతులపై ఈ పన్నును లీటరుకు 33 రూపాయలకి కుదించింది.

# బంగ్లాదేశ్‌పై అసోం సీఎం హిమంత బిశ్వశర్మ వివాదాస్పద వ్యాఖ్యలు

**అసోం:** బంగ్లాదేశ్ అంశంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్ప దమయ్యాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ స్పందించింది. హిమంత శర్మ చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ బంగ్లాదేశ్‌లోని భారత ప్రధాన రాయబారి పవన్ బాధేకు బంగ్లాదేశ్ సమన్లు జారీ చేసింది. హిమంత చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకమరమని, ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య సంబంధాల్ని దెబ్బతీస్తాయని బంగ్లా పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ విదేశాంగ శాఖ నోటీసుల్లో పేర్కొంది. గత ఏప్రిల్‌లో హిమంత శర్మ ఒక మీడియా సంస్తతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇండియా--బంగ్లాదేశ్ మధ్య దౌత్య సంబంధాలపై మాట్లాడారు. కొద్ది రోజుల క్రితం వరకు ఇరు దేశాల మధ్య సంబంధాలు అంతగా బాలేని సంగతి తెలిసిందే. అక్కడ కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పరిస్తితిలో కాస్త మార్పు వచ్చింది. మళ్లీ ఇండియా--బంగ్లా మధ్య సంబంధాలు మెరుగయ్యాయి. దౌత్య కార్యాల యాలు ప్రారంభమయ్యాయి. ఇదే అంశంపై హిమంతను మీడియా సంస్థ ప్రశ్నించింది. దీనిపై ఆయన మాట్లాడుతూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుపడకపోవడమే అసోంకు మంచిదని వ్యాఖ్యానించారు." యూనస్ నాయకత్వంలో బంగ్లాదేశ్ ఉన్నప్పుడు ఇండియా--బంగ్లా మధ్య సంబంధాలు ఎలా ఉండేవో ఎప్పటికీ అలాగే ఉండాలని కోరుకుం టాను. ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగ వ్వకూడదని ప్రతి రోజూ ఉదయం దేవుడిని కోరుకుంటా. రెండు దేశాల మధ్య సంబంధాలు బాగోలేకపోవడమే మాకు మంచిది. ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగైతే, అసోంలో అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశీయులు వారి దేశానికి పంపించడం సాధ్యపడకపోవచ్చు. దీనివల్ల అసోంకు నష్టం. అందుకే అసోం ప్రజలు కూడా ఇరు దేశాల మధ్య సంబంధాలు బావుండకూడదని కోరుకుంటారు.



# బెంగాల్, పుదుచ్చరిల్లో అత్యధికంగా ఓట్లు వేసిన ట్రాన్స్‌జెండర్లు



**న్యూఢిల్లీ:** తాజాగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ట్రాన్స్ జెండర్లు భారీ సంఖ్యలో ఓట్లు వేశారు. ఎన్నికల సంఘం ఇవాళ ఆ నివేదికను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్‌లో ట్రాన్స్‌జెండర్లు అధిక సంఖ్యలో ఓటు వేశారు. బెంగాల్‌లో సుమారు 91.28 శాతం ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేసినట్లు ఈసీ చెప్పింది. ఆ రాష్ట్రంలో రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో 1257 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటేశారు. తొలి దశలో 464, రెండో దశలో 792 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటేశారు. తొలి దశలో ఓటింగ్ 56.79 శాతం, రెండో దశలో 91.28 శాతం మంది ట్రాన్స్‌జెండర్లు ఓటేశారు. అయితే పుదుచ్చరిలో అత్యధిక సంఖ్యలో ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పుదుచ్చరిలో 91.81 శాతం మంది ట్రాన్స్‌జెండర్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వాడుకున్నారు. పుదుచ్చరిలో మొత్తం 139 మంది ఉండగా, దాంట్లో 91.81 శాతం మంది ట్రాన్స్‌జెండర్లు ఓటు వేశారు. తమిళనాడులో 7728 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. దాంట్లో ఏప్రిల్ 23వ తేదిన జరిగిన ఎన్నికల్లో 60.49 శాతం మంది ఓటేశారు. ఇక అస్సాంలో 343 మంది ఓటర్లు ఉండగా, దాంట్లో 36.84 శాతం మంది ఓటే శారు. కేరళలో 277 మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా, 57.04 మంది ఓటేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో థార్డ్ జెండర్ కేట గిరీలో నమోదు చేసిన వారిలో సుమారు 27 శాతం మంది ఓటేశారు. ఆ ఎన్నికల కోసం 48,194 మంది ఆ కేటగిరీలో ఓటు నమోదు చేసుకు న్నారు. 2019లో సంఖ్య 39,075గా ఉంది.

# కౌంటింగ్‌పై అనుమానాలకు తావులేదు- సీసీకెమెరాలను ఆఫ్ చేయలేదు

**బంగాల్ :** బంగాల్ లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై తృణమూల్ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ఖండించారు. మొత్తం లెక్కింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారమే జరుగుతుందని స్పష్టం చేశారు. కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూములు, ప్రవేశ ద్వారాలు సహా అన్ని కీలక ప్రాంతాల్లో నిఘా కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియ 100 శాతం నిబంధనలకు అనుగుణంగా, అత్యంత కచ్చితత్వంతో జరుగుతుందని సీఈఓ హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లోనే ప్రతి రౌండ్ లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తున్నామని చెప్పారు. అయితే కొన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు నిలిపివేశారని, లెక్కింపులో పారదర్శకత లోపించిందని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం వెంటనే స్పందించి, అలాంటి ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పింది. పూర్తి విశ్వాసం ఉంచాలి! ఎన్నికల ప్రక్రియపై ప్రజలు, రాజకీయ పార్టీలు పూర్తి విశ్వాసం ఉంచాలని సీఈఓ కోరారు.





పారదర్శకత, నిష్పక్షపాతతకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని, ప్రతి ఓటు విలువను కాపాడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఖుదిరామ్ అనుశీలన్ కేంద్రంలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు ఉన్నాయని అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, సాధారణ పరిశీలకుల సమక్షంలో వాటిని మూసివేసి సీల్ చేసినట్లు వెల్లడించారు. చివరి స్ట్రాంగ్ రూమ్‌ను గురువారం(30-04-2026) ఉదయం సుమారు 5.15 గంటలకు సీల్ చేసినట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ల కోసం ప్రత్యేక స్ట్రాంగ్ రూమ్ కాగా అదే ప్రాంగణంలో పోస్టల్ బ్యాలెట్ల కోసం ప్రత్యేక స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సిబ్బంది, ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈటీబీపీఎస్?) ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను అసెంబ్లీ వారీగా వర్గీకరించే ప్రక్రియ మాత్రమే జరుగుతోందని వివరించారు. ఈ ప్రక్రియను ప్రధాన స్ట్రాంగ్ రూముల వెలుపల కారిడార్‌లో నిర్వహించారని స్పష్టం చేశారు. ఈ-మెయిల్ ద్వారా సమాచారందీని గురించి రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు) అన్ని రాజకీయ పార్టీలకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లకు కూడా దీనిపై ముందుగానే తెలియజేసినట్లు పేర్కొన్నారు. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై సంబంధిత పార్టీల ప్రతినిధులు లేకుండానే బ్యాలెట్ బాక్సులను తెరిచిందని టీఎంసీ ఆరోపించింది. ఇది ప్రజాస్వామ్య హత్యతో సమానమని విమర్శించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఒక వీడియోను కూడా ఆ పార్టీ విడుదల చేసింది. ఇండోర్ స్టేడియం వెలుపల ధర్నా టీఎంసీ సీనియర్ నేతలు శశి పాంజా, కునాల్ ఘోష్ నేతాజీ ఇండోర్ స్టేడియం వెలుపల ధర్నాకు దిగారు. స్ట్రాంగ్ రూమ్‌లో తమ ప్రతినిధులను అనుమతించడం లేదని, పోస్టల్ బ్యాలెట్లతో చెలగాటమాడుతున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. పారదర్శకత లోపించిందని ఆరోపించారు. తరువాత ధర్నాను విరమించిన కునాల్ ఘోష్, స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను ముందస్తు సమాచారం లేకుండా తెరవడం ఎన్నికల సంఘం తప్పిదమని అన్నారు. అదనపు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు ఇకపై అధికారిక సమాచారం ఇవ్వకుండా స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను తెరవమని ఈసీ హామీ ఇచ్చిందని తెలిపారు. అదనపు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా, అందుకు కూడా అధికారులు అంగీకరించినట్లు చెప్పారు. అయితే టీఎంసీ ఓటమికి ముందుగానే కారణాలు వెతుక్కుంటూ వదంతులు వ్యాప్తి చేస్తోందని బీజేపీ నేత తపస్ రాయ్ విమర్శించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడు స్థాయిల భద్రత ఉందని, తమ తరఫున కూడా ఇద్దరు ప్రతినిధులను పర్యవేక్షణకు నియమిస్తామని తెలిపారు.

# రాజులు, చక్రవర్తుల రహస్య భాష- 800ఏళ్ల క్రితం నాటి 'మోదీ లిపి'ని కాపాడేందుకు సర్కార్ కృషి- ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు


**న్యూ ఢిల్లీ :** 800 ఏళ్ల క్రితం రాచరిక పాలనలో రాజులు, చక్రవర్తుల మధ్య జరిగే అధికారిక ఉత్తర ప్రత్యు త్తరాల గోప్యతను కాపాడటానికి ఉపయోగించిన 'మోదీ లిపి' మళ్లీ తెరపైకి వచ్చింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఉజ్జయినిలోని కాళిదాస అకాడమీ ప్రాంగణంలో మోదీ లిపి నేర్చుకునేందుకు శిక్షణను ఇస్తున్నారు. కొన్ని శతాబ్దాల క్రితం మరాఠాల పాలనలో ఉన్న దేశంలోని ప్రతి ప్రాంతంలోనూ ఈ మోదీ లిపిని వినియో గించేవారు. మధ్యప్రదేశ్‌లో అయితే ఈ లిపి 1960 వరకు వాడుకలో ఉండేది. అయితే టైప్‌రైటర్ ఆవిష్కరణతో ఈ లిపి క్రమంగా వాడుకలో నుంచి కనుమరుగైపోయింది. ఈ స్టోరీలో మోదీ లిపికి ఉన్న చరిత్ర గురించి సవిరంగా తెలుసుకుందాం. రెండు చోట్ల శిక్షణా శిబిరాలుమరాఠాల పాలనలో రాజులు, చక్రవర్తులు, పరిపాలనా యంత్రాంగం అత్యంత గోప్యంగా వాడిన మోదీ లిపి మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఉజ్జయినిలోని కాళిదాస అకాడమీ ప్రాంగణంలో ప్రస్తుతం జరుగుతున్న ఒక ప్రత్యేక శిక్షణా శిబిరంలో ఈ లిపిని నేర్పిస్తున్నారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ






మార్గదర్శకత్వంలో ఈ లిపిని నేర్పిస్తున్నారు. ముంబయి నుంచి వచ్చిన నిపుణులు మనోజ్ మరాస్కోల్వే, అమోల్ మోహల్కర్ ఈ ప్రాచీన లిపిని నేర్చుకునే ఔత్సాహికులకు శిక్షణ ఇస్తున్నారు. మరాఠా రాజుల పాలనలో మోదీ లిపిని రాజ వ్యవహారాల గోప్యతను కాపాడేందుకు వాడేవారని నిపుణులు మనోజ్ మరాస్కోల్వే, అమోల్ మోహల్కర్ తెలిపారు. అలాగే ఈ లిపిని బోధించడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యాన్ని సైతం వివరించారు. రాజులు రహస్య భాషలో లిఖించిన లక్షలాది పత్రాలను సమీప భవిష్యత్తులో అందరు చదవగలిగేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. మోదీ లిపికి పూర్వ వైభవం తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. రాజుల కాలంలో ఒక పాలకుడు మరొ కరికి సందేశం పంపాల్సి వచ్చిన ప్పుడు మోదీ లిపిని ఉపయో గించే వారని అన్నారు. మోదీ లిపి చాలా విలక్షణమైనదని స్పష్టం చేశారు. కవులు, సాహితీవేత్తలు ఈ లిపిని ప్రధానంగా వాడేవారని పేర్కొన్నా రు. రాజులు, బడ్జెట్ ప్రవేశపెట్ట డానికి ముందు గ్రామ ఖాతాలు, భూమి రిగు' మోదీ లిపి 800 ఏళ్ల క్రితం నాటిదని నిపుణుడు మనోజ్ మరాస్కోల్వే తెలిపారు. ఈ లిపి 1960 వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ అంతటా వాడుకలో ఉండేదన్నారు. 1960 తర్వాత దేవనాగరి లిపిని ప్రవేశపెట్టారని చెప్పారు. టైప్‌రైటర్ రాకతో అనేక పనులు ఎంతో సులభమయ్యాయని వివరించారు. మోదీ లిపిలో రాసేటప్పుడు చేతిని కాగితం పైనుంచి పైకి లేపాల్సిన అవసరం ఉండదని వెల్లడించారు. ఈ లిపిలో ఉన్న పత్రాల అతిపెద్ద సేకరణ నేటికీ పుణెలోనే భద్రంగా ఉందన్నారు. అందుకు ప్రధాన కారణం పీష్వా కాలం నాటి వారసత్వమేనని స్పష్టం చేశారు. 19వ శతాబ్దంలో బ్రిటిషర్ల పాలనా కాలంలో పరిపాలనా వ్యవహారాలలో దేవనాగరి, ఆంగ్ల లిపుల వినియోగానికి క్రమంగా ప్రాధాన్యత పెరగడం ప్రారంభవె ౦ందని పేర్కొన్నారు. "గతేడాది మధ్యప్రదేశ్ ప్రభు త్వం అహఈ ఏడాది ఏప్రిల్ 28- మే 7 వరకు ఉజ్జయినిలోని కాళిదాస అకాడమీలో ఒక శిక్షణా శిబిరం జరుగుతోం ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, సరళీకృతం చేయడానికి ఈ లిపిని ఉపయోగించారు. మరాఠా పాలకులు తమ రాజ్యాన్ని మధ్యప్రదేశ్‌కు విస్తరించినప్పుడు ఆ ప్రాంతానికి మోదీ లిపి చేరువైంది. మధ్యప్రదేశ్‌లోని సింధియా పాలకులు ఈ లిపిని మరింతగా ప్రోత్సహించారు. అధికారిక శాసనాలు, ఆర్థిక ఖాతాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, రహస్య పత్రాల కోసం ఈ లిపిని విస్తృతంగా ఉపయోగించారు. ఇదే ఈ లిపి బాగా ప్రాచుర్యం పొందడానికి ఒక ముఖ్య కారణం" అని మోదీ లిపి నిపుణుడు అలోక్ మొహల్కర్ తెలిపారు.

# భగ్గుమన్న భానుడు.. వేలూరులో అత్యధికంగా 42.4 డిగ్రీలు



**చెన్నై:** తమిళనాడు రాష్ట్రంలో ఎండ తీవ్రత రోజురోజుకు అధికమవుతోంది. ఈ నెల 4వ తేది అగ్ని నక్షత్రం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఇప్పుడే ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అల్లాడుతున్నారు. రాష్ట్రంలో 17 ప్రాంతాల్లో గురువారం ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయ్యాయి. వేలూరులో గరిష్టంగా 42.4 డిగ్రీలుగా నమోదైంది. అలాగే, కరూర్ పరమత్తిలో 41.5 డిగ్రీలు, ఈరోడ్ 41.4 డిగ్రీలు, తిరుచ్చి 40.9 డిగ్రీలు, తిరుత్తణి 40.6 డిగ్రీలు, మదురై విమానాశ్రయం 40.5 డిగ్రీలు, చెన్నై మీనంబాక్కంలో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే, నామక్కల్‌లో 39.5 డిగ్రీలు, మదురై నగరంలో 39.4 డిగ్రీలు, తిరుపత్తూర్‌లో 39.4 డిగ్రీలు, ధర్మపురిలో 39.2 డిగ్రీలు, తంజావూరులో 39 డిగ్రీలు, చెన్నై నుంగంబాక్కంలో 38 డిగ్రీలు, కోయంబత్తూర్‌లో 37.9 డిగ్రీలు, పాళయంకోటలో 37.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, రాజధాని నగరం చెన్నైలో శుక్రవారం 41 డిగ్రీల సెల్సియస్ వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని కేంద్రం తెలిపింది.

# ఇరాన్ నాయకత్వంలో అంతర్యుద్ధం.



**ఇరాన్ :** నాయకత్వంలో అంతర్యుద్ధం మొదలైనట్లు కనిపిస్తోంది. అయతొల్లా ఖమేనీ మరణం తర్వాత ఆ దేశానికి నాయకత్వ సమస్య వేధిస్తుంది. ఇప్పుడు ఇరాన్‌ను నడిపిస్తున్న వారి మధ్య విబేధాలు కూడా మొదలయ్యాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీని తొలగించాలని ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగర్ ఘలిబాఫ్ కోరుతున్నారు. ఇరాన్‌కు సంబంధించిన అనేక వ్యవహారాల్లో అబ్బాస్ స్వతంత్రంగా వ్యవహరిస్తుండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా.. ఇరాన్ అధ్యక్షుడు, ఇతర నేతల్ని సంప్రదించడం లేదు. అలాగే, ఇరాన్ సైనిక సంస్థ అయిన ఐఆర్‌జీసీతో సన్నిహితంగా ఉంటున్నారు. ఆ సంస్థతో కలిసి అబ్బాస్ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమెరికాతో అణు చర్చల అంశంలో కూడా అబ్బాస్ సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధ్యక్షుడు, పార్లమెంట్ స్పీకర్, ఇతర నేతలతో పంచుకోవడం లేదు. అంతేకాదు, ఐఆర్‌జీసీ కమాండర్ అహ్మద్ వాహిదితో సన్నిహితంగా ఉంటున్నారు. ఆయనను మాత్రమే సంప్రదిస్తూ అణు చర్చల అంశంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

# ఇరాన్‌తో యుద్ధం ముగిసింది- సెనేట్‌లో ప్రకటించిన అమెరికా

**అమెరికా :** ఓ వైపు ఇరాన్‌తో యుద్ధం, మరోవైపు నాటో కూటమిలోని మిత్రదేశాలతో విభేదాలను డీల్ చేయడంలో ట్రంప్ సర్కారు నిమగ్నమైంది. ఈ తరుణంలో ఇరాన్‌తో యుద్ధం ఇప్పటికే ఆగిపో యిందని అమెరికా సెనెట్ వేదికగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. ఇరాన్‌పై సైనిక చర్య 60 రోజులకు మించి కొనసా గనందున, 1973 చట్టం ప్రకారం దానికి కాంగ్రెస్ అనుమతిని పొందాల్సిన అవసరం లేదని అమెరికా ప్రభుత్వ వర్గాలు వెల్లడించా యి. పశ్చిమాసియా యుద్ధం ఫిబ్రవరి 28న మొదలవగా ఏప్రిల్ 7 నుంచే కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని, దాని నిరవధిక పొడిగింపు కూడా జరిగిందని గుర్తుచేశాయి. ఇరాన్‌పై యుద్ధం వేళ తమకు ఏమాత్రం సహకరించని నాటో



కూటమి దేశాలు స్పెయిన్, ఇటలీ నుంచి అమెరికా సైన్యాల్ని వెనక్కి పిలిపించే అంశాన్ని పరిశీలిస్తున్నానని ప్రెసిడెంట్ ట్రంప్ ప్రకటించారు. తాను ఎందుకలా చేయకూడదని ఆయన ప్రశ్నించారు కాంగ్రెస్ అనుమతిని తప్పించుకున్న ట్రంప్ సర్కారు. ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సర్కారు వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఏప్రిల్ మొదటివారంలోనే ఇరాన్‌తో అమెరికా యుద్ధం ఆగిపోయిందని సెనెట్‌లో ప్రకటించింది. ఆ దేశంతో యుద్ధం 60 రోజులకు మించి కొనసాగనందున కాంగ్రెస్ అనుమతిని పొందాల్సిన అవసరం లేదని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టంచేశారు. దీనికి సంబంధించిన తీర్మానంపై సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించగా 47 - 50 ఓట్లు వచ్చాయి. ఇరాన్‌పై సైనిక చర్య విషయంలో అమెరికా ప్రెసిడెంట్‌కే నిర్ణయాధికారం ఉండాలనే ప్రతిపాదనకు అనుకూలంగా అధికార రిపబ్లికన్ పార్టీకి చెందిన 49 మంది సభ్యులు ఓట్లు వేశారు. అయితే పశ్చిమాసియా నుంచి అమెరికా సైన్యాల్ని వెనక్కి పిలవాలనే ప్రతిపాదనకు అనుకూలంగా ఇద్దరు రిపబ్లికన్లు ఓట్లు వేశారు. ఇక విపక్ష డెమొక్రటిక్ పార్టీకి చెందిన 45 మంది సభ్యులు గల్ఫ్ యుద్ధాన్ని ఆపాలనే ప్రతిపాదనకు మద్దతు పలికారు. కానీ 1 డెమొక్రటిక్ పార్టీ సభ్యుడు ట్రంప్ సర్కారుకు అనుకూలంగా ఓటువేశాడు. మొత్తం మీద ఈ ఓటింగ్‌లో నెగ్గడం ద్వారా ఇరాన్‌పై యుద్ధం విషయంలో కాంగ్రెస్ అనుమతిని పొందే అవసరం నుంచి ట్రంప్ సర్కారు తప్పించుకుంది. రోజుల గడువు మే 1వ తేదీ(శుక్రవారం)తో ముగుస్తుంది. ఈ పొడిగింపు యుద్ధాన్ని కొనసాగించేందుకు కాదు. సైన్యాల్ని

# సత్యనారాయణ వ్రతం- ఈ నియమాలు పాటిస్తే అష్టైశ్వర్యాలు ఖాయం!

సాధారణంగా కొత్తగా పెళ్లైన వధూవరులచేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేయించడం సంప్రదాయం. అలాగే నూతన గృహప్రవేశం సమయంలో కూడా సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం ఆచారం. అలా కాకుండా ఒక నియమం ప్రకారం ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిస్తే అనేక కష్టనష్టాల నుంచి ఉపశమనం లభిస్తుందని శాస్త్రవచనం. ఈ కథనంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను తెలుసుకుందాం.



**అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం**

జీవితంలో ఎంత ప్రయత్నించినా ఎదుగుదల లేకపోవడం, ఆర్థిక సమస్యలు, తలపెట్టిన పనుల్లో ఆటంకాలు, వివాహ ప్రయత్నాలు కలిసి రాకపోవడం, అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆస్థి తగాదాలు, కోర్టు సమస్యలు ఇలా సమస్య ఏదైనా దానికి పరిష్కారం ఒక్కటే అని పురాణాలు చెబుతున్నాయి. అదే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వస్తుంది. 'శ్రీ సత్యనారాయణ స్వామి' వ్రతాన్ని పౌర్ణమి రోజున ఆచరించడం వల్ల విశేషమైన ఫలితాలు కలుగుతాయనేది మహర్షుల మాట. మరి ఈ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఎలా ఆచరించాలి? ఎన్ని మాసాలు ఆచరించాలి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**సత్యనారాయణ స్వామి వ్రతం ఎప్పుడు ప్రారంభించాలి?**

ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వచ్చినప్పటికీ ఒక నియమానుసారం ఏడాది పాటు ప్రతి పౌర్ణమికి సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించాలనుకునే వారు వైశాఖ శుద్ధ పౌర్ణమి నుంచి ప్రారంభించడం మంచిది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి కాబట్టి ఈ రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం సకల శుభప్రదమని స్కంద పురాణంలో వివరించి ఉంది.

**సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టత**

శ్రీ మహావిష్ణువును సత్య స్వరూపుడిగా ఆరాధించే అత్యంత పవిత్రమైన పూజ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతం ఆచరించడం వల్ల కుటుంబంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆరోగ్య సిద్ధి కలుగుతాయని, సత్యం పలికే అలవాటు పెరుగుతుందని నమ్మకం. ముఖ్యంగా నూతన గృహప్రవేశం, వివాహం, ఇతర శుభకార్యాల సమయంలో ఈ వ్రతం చేయడం హిందూ సాంప్రదాయంలో చాలా విశిష్టమైనది. ముఖ్యంగా వైశాఖ పౌర్ణమి, కార్తీక పౌర్ణమి, మాఘ పౌర్ణమి రోజుల్లో సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే ఇతర మాసాల్లో పున్నమి రోజుల్లో చేసిన దానికన్నా కోటిరెట్ల అధిక ఫలం లభిస్తుందని మహర్షులు చెబుతారు.

**సత్యమే దైవం**

సత్యనారాయణ స్వామి వ్రతం సత్యం, ధర్మంయొక్క ప్రాముఖ్యతను తెలుపుతుంది. "సత్యమేవ జయతే" అన్న వేద వాక్యానికి అనుగుణంగా, సత్యాన్ని ఆశ్రయించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయనే సందేశాన్ని ఈ వ్రతం అందిస్తుంది.

**అష్టైశ్వర్య సిద్ధి**

ప్రతి పౌర్ణమికి ఇంట్లో సత్యనారాయణ వ్రతం చేసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు పొందుతారని పురాణాలు చెబుతున్నాయి.

**కష్టాలు తొలగిపోవడం**

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఒక ఏడాది పాటు ప్రతి మాసంలో వచ్చే పున్నమి రోజు ఆచరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు, కష్టాలు, దరిద్రం తొలగిపోతాయని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం.

***వ్రత విధానం***

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడానికి ముందుగా ఒక పీటపై బియ్యం పోసి దానిపై శ్రీ సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్ఠించుకోవాలి. ముందుగా దీపారాధన చేసి పసుపు గణపతిని పూజించాలి. అనంతరం అష్టోత్తర శతనామాలతో సత్యనారాయణుని పూజించాలి.

**కథా శ్రవణం**

సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమైన అంశం కథా శ్రవణం. ఈ వ్రతంలో మొత్తం 5 కథలు ఉంటాయి. ఈ కథలన్నీ సత్యాన్ని పాటించడం ఎంత గొప్పదో వివరిస్తాయి. భగవంతునికైనా సరే ఇచ్చిన మాట తప్పకూడదన్న సత్యాన్ని చెబుతూ, మాట తప్పితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో వ్రతమాహత్యం తెలుపుతుంది. వ్రతంలో భాగంగా భక్తిశ్రద్ధలతో ఈ 5 కథలు వినాలి. సత్యం, రుజువర్తనం ద్వారా సకల శుభాలు, ఐశ్వర్యాలు ఎలా పొందవచ్చో ఈ కథలు మనకు తెలుపుతాయి.

**ప్రసాద మహత్యం**

సత్యనారాయణ స్వామి వ్రతానికి ఎంత మహత్యం ఉందో, ఈ వ్రతంలో స్వామికి నివేదించే ప్రసాదానికి కూడా అంతే మహిమ ఉంది. అసలు సత్యనారాయణ స్వామి వ్రతం మొత్తం చేసుకుని ప్రసాదం స్వీకరించక పోవడం కానీ, ప్రసాదాన్ని చులకన చేయడం కానీ చేస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో వ్రత కథలో వివరించి ఉంటుంది. రవ్వ, పంచదారాలతో చేసే శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదం రుచి శుచిలోనే కాదు మహిమలో కూడా ఉన్నతమైనది. అందుకే సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని అడిగి మరీ తీసుకోవాలి శాస్త్రం చెబుతోంది. సత్యనారాయణ స్వామి వ్రతం కేవలం ఒక పూజ మాత్రమే కాదు, సత్యాన్ని ఆచరిస్తూ, కష్టాలను తొలగించమని భగవంతుని శరణు వేడుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందే అద్భుతమైన మార్గం. అందువలన పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకునే అవకాశాన్ని వదులుకోకూడదు. ఈ పౌర్ణమి రోజు మనం కూడా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిద్దాం. సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ సత్యనారాయణ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయట!

వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి ఇవే గుర్తొస్తాయి. అయితే, రోజ్?మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయంటున్నారు నిపుణులు. అందుకే, కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారని తెలియజేస్తున్నారు. అందుకే, ఇది కిచెన్ గార్డెన్?లోనూ ఓ భాగమైందట. అయితే, ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు, దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!చీడపీడల నివారణ : బాల్కనీ, పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్?మేరీ మొక్కని నాటాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే, ఈ మొక్క వాసన మనకు పరిమళ భరితంగా అనిపిస్తుందట. కానీ, చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవని అంటున్నారు. అందుకే, కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. వార్డ్?రోబ్ మూలల్లో : వార్డ్?రోబ్స్?లో చేరిన సిల్వర్ ఫిష్ వంటి చిన్నచిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్?మేరీ చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్‌రోబ్ మూలల్లో ఉంచడం మేలని సూచిస్తున్నారు. తేనెతో నిగనిగలాడే చర్మం – తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయంక్రిమి సంహారిణిగా : రోజ్?మేరీలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొద్దిగా వైట్ వినెగర్‌లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్‌మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ



మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్?లో పోసుకోవాలని చెబుతున్నారు. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దీంతో ఆయా ఉపరితల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు. బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు. బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ేస్తున్నారు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు. బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలంటున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. అలంకరణ కోసం : పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా రోజ్‌మేరీ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చని నిపుణులు ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని అంటున్నారు. ఇల్లంతా పరిమళ భరితంగా : నీళ్లు, నిమ్మరసం, రోజ్?మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని నిపుణులు. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళ భరితంగా మారుతుందని చెబుతున్నారు. ఇలా ఇంటిని సువాసన భరితం చేయడంలోనూ రోజ్?మేరీ కీలక పాత్ర పోషిస్తుందని వివరిస్తున్నారు. పర్యావరణ హితంగా : రోజ్?మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్ మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయత్నం పర్యావరణ హితంగానూ ఉంటుందని అంటున్నారు.

# కురుల అందానికి కుంకుడు కాయ - జుట్టు ఒత్తుగా పెరుగుతుందట!



జుట్టు రాలిపోతుందని ఒకరూ, ఎన్ని షాంపూలు వాడినా చుండ్రు తగ్గడం లేదని ఇంకొందరూ వాపోతుంటారు. మరికొందరు, మొటిమల సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. అయితే, వీటన్నింటికీ పరిష్కారం ఖరీదైన షాంపూలు, క్రీముల్లో లేదట. మన పూర్వీకులు వాడిన కుంకుడు కాయల్లో ఉందంటోందని ఆయుర్వేదం నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కుంకుడు కాయ వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!కుంకుడుకాయల్లోని యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాల వల్ల చుండ్రు సమస్య తగ్గుతుందంటున్నారు నిపుణులు. జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదుగుదలకు తోడ్పడుతాయని తెలియజేస్తున్నారు. అయితే, దీన్ని నేరుగా వాడే బదులు, కాసిన్ని మందార ఆకుల్ని కలిపి తలస్నానం మంచిదని సూచిస్తున్నారు. ఇలా కనీసం నాలుగు లేదా ఐదు వారాలు చేస్తే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. 'ఏకాగ్రత, జ్ఞాపకశక్తి' తగ్గిపోతోందా? – ఈ పనులతో మీ బ్రెయిన్ ? షార్ప్?గా పనిచేస్తుందట!చేస్తే మాడు నుంచి చివర్ల వరకూ పట్టిన మురికితోపాటు రసాయనాల తాలూకు ప్రభావమూ కుంకుడుకాయ షాంపూ జుట్టులోని మలినాలను తొలగించి, కురులకు కాంతివంతమైన మెరుపును అందిస్తుందని ×త్వతీఅఫ్అశీఖ్రీ జీశీబతీఖ్రీ శీట ్ౖరష్టుతీఖిఎవబ్అఖ్రీ =వంఖతీఎష్ట్ర ఖఅస ాజూజూశ్రీఅఎ్ఖ్అశీఅం పేర్కొంది. ఇది వెంట్రుకల కుదుళ్లను బలపరచడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందని తెలిపింది. అందమైన పాదాల కోసం : చాలామంది ముఖ సౌందర్యంపై చూపిన శ్రద్ధ పాదాలపై చూపించరు. దీంతో అవి కాంతి విహీనంగా కనిపిస్తాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, గోళ్లు, మడమలు మురికిగా మారతాయని అంటున్నారు. వీటిని శుభ్రం చేయడానికి కుంకుడు రసంలో కాస్త గులాబీ నీరు చేర్చి ఓ పది నిమిషాలు అందులో ఉంచాలని సూచిస్తున్నారు. ఆపై పాదాలకు సున్నితంగా మసాజ్ చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. తద్వారా టాన్, డెడ్ స్కిన్ వదిలిపోతుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, పాదాలూ కోమలంగా మారతాయని పేర్కొంటున్నారు. చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన చర్మానికి క్లెన్సర్?గా : కుంకుడుకాయలకు యాంటీ బ్యాక్టీరియా, యాంటీ అలర్జీ గుణాలు ఉంటాయని నిపుణులు చెబుతునాయని పేర్కొంటున్నారు. ఇందుకోసం కుంకుడు రసంలో ముంచిన దూదితో ముఖాన్ని శుభ్రర్నారు. అందుకే, ఇవి చర్మానికి క్లెన్సర్?గానూ వాడొచ్చని సూచిస్తున్నారు. మొటిమలూ, వాటి తాలూకు మచ్చలూ దూరమవుతాయని పేర్కొంటున్నారు. ఇందుకోసం కుంకుడు రసంలో ముంచిన దూదితో ముఖాన్ని శుభ్రం చేస్తే సరిపోతుందని అంటున్నారు. ఇలా క్రమం తప్పకుండా చేస్తా మొటిమలు సమస్య దూరమవుతుందని తీవంఖతీఎష్ట్రస్త్రఫ్వ పేర్కొంది. జుట్టు సమస్యలకు : జుట్టు రాలడానికి కాలుష్యం, ఇతరత్రా సమస్యలు లాంటి ప్రధాన పేర్కొంది. జుట్టు సమస్యలకు : జుట్టు కారణం. ఈ ఇబ్బందికి చెక్ పెట్టడానికి కుంకుడు రసం చక్కటి పరిష్కరమంటున్నారు నిపుణులు. వాటిని రెండు మూడు గంటల ముందు నానబెట్టి రసం తీయాలట. దీనికి పావు కప్పు కలబంద గుజ్జు కలిపి తలకు రాయాలని చెబుతున్నారు. ఆ తర్వాత ఐదు నిమిషాలాగి రుద్ది తలస్నానం చేస్తే మాడు నుంచి చివర్ల వరకూ పట్టిన మురికితోపాటు రసాయనాల తాలూకు ప్రభావమూ వదులుతుందని తెలియజేస్తున్నారు. కుంకుడుకాయ షాంపూ జుట్టులోని మలినాలను తొలగించి, కురులకు కాంతివంతమైన మెరుపును అందిస్తుందని ×త్వతీఅఫ్అశీఖ్రీ జీశీబతీఖ్రీ శీట ్ౖరష్టుతీఖిఎవబ్అఖ్రీ =వంఖతీఎష్ట్ర ఖఅస ాజూజూశ్రీఅఎ్ఖ్అశీఅం పేర్కొంది. ఇది వెంట్రుకల కుదుళ్లను బలపరచడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందని తెలిపింది. అందమైన పాదాల కోసం : చాలామంది ముఖ సౌందర్యంపై చూపిన శ్రద్ధ పాదాలపై చూపించరు. దీంతో అవి కాంతి విహీనంగా కనిపిస్తాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, గోళ్లు, మడమలు మురికిగా మారతాయని అంటున్నారు. వీటిని శుభ్రం చేయడానికి కుంకుడు రసంలో కాస్త గులాబీ నీరు చేర్చి ఓ పది నిమిషాలు అందులో ఉంచాలని సూచిస్తున్నారు. ఆపై పాదాలకు సున్నితంగా మసాజపేర్కొంది. జుట్టు సమస్యలకు : జుట్టు చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. తద్వారా టాన్, డెడ్ స్కిన్ వదిలిపోతుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, పాదాలూ కోమలంగా మారతాయని పేర్కొంటున్నారు. చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కోర్టుకు చేరిన ఎలాన్ మస్క్ - సామ్ ఆల్ట్‌మన్ వివాదం- ఏం జరిగిందంటే?



ఎలాన్ మస్క్, సామ్ ఆల్ట్‌మన్‌ల మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కోర్టుకు చేరింది. ఏప్రిల్ 28, 2026న అమెరికాలోని ఓక్ల్యాండ్‌లో ఉన్న ఫెడరల్ కోర్టులో ఈ దావా విచారణ ప్రారంభమైంది. ఇందులో మస్క్ తన మాజీ సంస్థ అయిన ఓపెన్‌ఏఐపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

2015లో ఈ సంస్థకు పునాది వేసింది తానేనని మస్క్ పేర్కొన్నారు. వాస్తవానికి, ఆరంభ నిధులను సమకూర్చడమే కాకుండా, సంస్థకు పేరును సూచించి, పలువురు కీలక వ్యక్తులను బృందంలోకి తీసుకువచ్చింది కూడా తానేనని తెలిపారు. ఇంకా ఓపెన్?ఏఐ పూర్తిగా లాభాపేక్ష లేని సంస్థగానే కొనసాగాలని ఉద్దేశంతో తాను సుమారు వి38 మిలియన్లు విరాళంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత కంపెనీ తన వైఖరిని మార్చుకుందని ఆరోపించారు. "ఓపెన్?ఏఐ పూర్తిగా లాభాపేక్ష లేని సంస్థగా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశాం. ఏ ఒక్క వ్యక్తి లేదా కార్పొరేషన్ ప్రయోజనం కోసం కాకుండా, యావత్ మానవాళి ప్రయోజనం కోసం కృత్రిమ మేధస్సును అభివృద్ధి చేశాం. మొదట్లో ప్రతి ఒక్కరూ దీనిపై అంగీకరించారు. అయితే 2019లో లాభాపేక్షతో కూడిన ఒక విభాగం ఏర్పాటైంది. ఇది మైక్రోసాఫ్ట్ వంటి ప్రధాన కార్పొరేషన్ల నుంచి బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించింది" అని మస్క్ అంటున్నారు. ముఖ్యంగా సామ్ ఆల్ట్‌మన్, గ్రెగ్ బ్రాక్‌మన్ కంపెనీ లక్ష్యానికి ద్రోహం చేశారని, వ్యక్తిగత లాభాల కోసం ఈ స్వచ్ఛంద సంస్థను దోచుకున్నారని మస్క్ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వి150 బిలియన్లకు పైగా నష్టపరిహారాన్ని కోరారు. ఈ నిధులను చట్టబద్ధంగా ఓపెన్?ఏఐ స్వచ్ఛంద విభాగానికి కేటాయించాలని అన్నారు. అదనంగా, ఆల్ట్‌మన్, బ్రాక్‌మన్‌లను తమ పదవుల నుంచి తొలగించాలని, కంపెనీని తిరిగి లాభాపేక్ష లేని సంస్థగా పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. 'మస్క్ సీఈవో కావాలనుకున్నారు': మస్క్ సాక్ష్యం ఇస్తున్న సమయంలో కోర్టులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒక స్వచ్ఛంద సంస్థను దోచుకోవడాన్ని సహిస్తే, యునైటెడ్ స్టేట్స్‌లోని మొత్తం స్వచ్ఛంద సేవా వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని ఆయన వాదించారు. దీనికి ప్రతిస్పందనగా, ఓపెన్‌ఏఐ తరఫు న్యాయవాది, మస్క్ స్వయంగా నియంత్రణను చేజిక్కించుకుని సీఈవో కావాలని ప్రయత్నించారని, అది జరగకపోవడంతో ఆయన ఈ దావా వేశారని ఎదురు వాదించారు. ఏఐ భద్రత విషయంలో మస్క్‌కు నిజంగా చిత్తశుద్ధి లేదని, కేవలం తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడమే ఆయన అసలు లక్ష్యమని ఆరోపించారు. మరోవైపు సోషల్ మీడియాలో తమ వ్యాఖ్యల తీవ్రతను తగ్గించుకోవాలని న్యాయమూర్తి గొంజాలెజ్ రోజర్స్ ఇరు పక్షాలకు సూచించారు. ఓపెన్?ఏఐలో భారీ పెట్టుబడి పెట్టినందున, మైక్రోసాఫ్ట్? కూడా ఇందులో పరోక్షంగా ఇరుక్కుంది. ఈ కేసు కేవలం ఇద్దరు ప్రముఖ వ్యాపారవేత్తల మధ్య పోరాటం మాత్రమే కాదు; ఇది మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశ్రమ భవిష్యత్తుపై ప్రభావం చూపగలదు.

# ఆర్సీబీ అభిమానుల మండిపాటు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టు గెలుపొందగా.. తొలిసారి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ క్యాచ్ పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంలో అంపైర్‌తో విరాట్ కోహ్లీ వాగ్వాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఆర్‌సిబి ఇన్నింగ్స్‌లోని 8వ ఓవర్‌లో జరిగింది. అర్షద్ ఖాన్ వేసిన బంతిని రజత్ పాటిదార్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ వైపు కొట్టాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న జాసన్ హోల్డర్, దాన్ని పట్టుకోవడానికి పరుగెత్తి స్లైడ్ చేశాడు. అయితే, హోల్డర్ పట్టుకున్న బంతిని వెంటనే నేలపై తాకింది. ఆన్-ఫీల్డ్ అంపైర్ సాఫ్ట్ సిగ్నల్ నియమం ఇప్పుడు అమలులో లేనప్పటికీ, థర్డ్ అంపైర్ కూడా దానిని 'అవుట్'గా ప్రకటించడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. క్రికెట్ లా 33.3 ప్రకారం, ఒక ఫీల్డర్ బంతిపై మాత్రమే కాకుండా తన కదలికలపై కూడా పూర్తి నియంత్రణ కలిగి ఉండాలి. ఫీల్డర్ బంతిని పట్టుకున్న తర్వాత జారుతున్నప్పుడు లేదా కింద పడుతున్నప్పుడు బంతి నేలను తాకితే, అది చట్టబద్ధమైన క్యాచ్‌గా పరిగణించరు. గతంలో యాషెస్ సిరీస్‌లో మిచెల్ స్టార్క్ ఇలాంటి క్యాచ్ పట్టినప్పుడు, దానిని 'నాటౌట్'గా ప్రకటించారు. ఆ సంఘటనను ప్రస్తావించిన ఇర్ఫాన్ పఠాన్, ఆకాష్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు అంపైర్ నిర్ణయం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే, టీవీ



అంపైర్ భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. క్యాచ్ పట్టిన వెంటనే బంతి తన నియంత్రణలోకి వచ్చిందని, క్యాచ్ పూర్తయిన తర్వాతే స్లైడింగ్ జరిగిందని చెబుతూ జాసన్ హోల్డర్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. దీనికి స్పందిస్తూ రవిచంద్రన్ అశ్విన్, హోల్డర్ చేతులు పెద్దవిగా ఉన్నాయని, బంతి అతని చేతుల్లో పూర్తిగా ఇమిడిపోయిందని అన్నారు. అతని వేళ్ల మధ్య గడ్డి ఉన్నంత మాత్రాన బంతి నేలను తాకినట్లు కాదని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలిచినా.. జేసన్ హోల్డర్‌కు ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చినా.. ఐపీఎల్ చరిత్రలో ఇదో మాయని మచ్చగా మిగిలిపోయే అవకాశం ఉంది. అలాగే, ఈ సంఘటనతో ఆర్సీబీ అభిమానులు మనస్తాపం చెందారన్నది కూడా నిజం.

# జట్టులోకి మిచెల్ స్టార్క్ ఎంట్రీ: అక్షర్ పటేల్

జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య ఉత్కంఠ పోరు జరుగుతోంది. ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అద్భుతమైన ఫామ్‌లో ఉండగా.. ఢిల్లీ క్యాపిటల్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.టాస్ గెలిచిన అనంతరం రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. పిచ్ కొంచెం పొడిగా, ప్యాచ్‌లుగా కనిపిస్తోందని.. అందుకే మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. రెండో ఇన్నింగ్స్ సమయానికి వికెట్ నెమ్మదించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. గత మ్యాచ్‌లో 228 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడం జట్టులో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ఈ మ్యాచ్‌లో పూర్తిస్థాయి 40 ఓవర్ల అత్యుత్తమ క్రికెట్ ఆడి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్ కోసం రాజస్థాన్ జట్టులో రవి బిష్ణోయ్, శు భమ్ దుబే తుది జట్టులోకి వచ్చారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోందని, లక్ష్యాన్ని ఛేదించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపాడు. గత వైఫల్యాలను పక్కన పెట్టి బేసిక్స్‌పై దృష్టి సారించడం ముఖ్యమని.. సానుకూల దృక్పథం, బాడీ లాంగ్వేజ్‌తో ఈ మ్యాచ్‌లో పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో జట్టులో మార్పులు అనివార్యమని ఆయన పేర్కొన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈ మ్యాచ్ కోసం మూడు కీలక మార్పులు చేసింది. స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టులోకి తిరిగి రాగా.. చమీరాకు చోటు దక్కలేదు.



అలాగే పాతుమ్ నిస్సంకా తుది జట్టులోకి రావడంతో డేవిడ్ మిల్లర్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. అశోక్ శర్మకు కూడా తుది జట్టులో అవకాశం లభించింది. హోమ్ గ్రౌండ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారా లేక ఢిల్లీ బౌలర్లు వారిని అడ్డుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఢిల్లీ క్యాపిటల్స్ (ప్లేయింగ్ శ×): కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), పాతుమ్ నిస్సాంక, నితీష్ రాణా, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్(కెప్టెన్), అశుతోష్ శర్మ, కైల్ జేమీసన్, మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, టి నటరాజన్ రాజస్థాన్ రాయల్స్ (ప్లేయింగ్ శ×): యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్(కెప్టెన్), డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, శుభమ్ దూబే, జోఫ్రా ఆర్చర్, రవి బిష్ణోయ్, నాంద్రే బర్గర్, బ్రిజేష్ శర్మ

# సన్‌రైజర్స్‌లోకి అంబరీష్ ఎంట్రీ



ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపుతోంది. భారీ విజయాలతో దూసుకెళ్తోంది. వరుసగా అయిదు విజయాలను తన ఖాతలో వేసుకుంది. మొన్నటికి మొన్న ముంబై ఇండియన్స్ ను వాళ్ల సొంత గడ్డ వాంఖెడే స్టేడియంలో చితగ్గొట్టడం అదరహో అనిపించుకుంది. ఈ మ్యాచ్ లో ఓడిన దెబ్బకు ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరింది. ప్లేఆఫ్స్ పై దాదాపుగా ఆశలు వదులుకున్నట్టయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్ లు ఆడిన సన్ రైజర్స్ ఆరింట్లో నెగ్గింది. మూడింట పరాజయాన్ని చవి చూసింది. మొత్తం 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా అయిదు మ్యాచ్ లు ఆడాల్సి ఉందీ జట్టుకు ఇందులో ఇంకో మూడు గెలిస్తే నేరుగా ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది పాట్ కమ్మిన్స్ సేన.ఈ పరిస్థితుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. గాయపడ్డ శివం మావి స్థానంలో 18 ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఆర్‌ఎస్ అంబరీష్ ఎంట్రీ అయ్యాడు. అతనితో కాంట్రాక్ట్ ను కుదుర్చుకుంది జట్టు మేనేజ్మెంట్. గత ఏడాది జరిగిన ఐపీఎల్ లో వేలంలో 75 లక్షల రూపాయల ధరకు శివం మావిని జట్టులోకి తీసుకుంది సన్ రైజర్స్. గజ్జల్లో గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికీ దూరం అయ్యాడు. దీంతో ఆర్‌ఎస్ అంబరీష్ తో అతని స్థానాన్ని భర్తీ చేసింది. కుడిచేతి మీడియం పేసర్, ఎడమచేతి బ్యాటర్ అయిన అంబరీష్ 2026 అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఆ టోర్నమెంట్‌లో 11 వికెట్లతో అతను టీమిండియా తరఫున అత్యధిక వికెట్లు తీసుకున్నాడు. జాయింట్ హయ్యెస్ట్ వికెట్ టేకర్ గా నిలిచాడీ తమిళనాడు క్రికెటర్. యంగ్ పేసర్లతో తొణికిసలాడుతోంది సన్ రైజర్స్ బౌలింగ్ డిపార్ట్మెంట్. ఇప్పటికే ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తోన్నారు ప్రఫుల్ హింగ్, సాకిబ్ హుస్సేన్. ఇప్పుడు వారితో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోనున్నాడు అంబరీష్. ఈ జట్టు ఈ ఆదివారం హైదరాబాద్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తదుపరి మ్యాచ్ ఆడనుంది.

# కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిందించడం సరికాదు



## - వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఆడిన ఎనిమిది మ్యాచుల్లో ఆరు ఓటములతో ప్లేఆఫ్ ఆశలు గల్లంతయ్యే స్థితిలో ఉన్న ఈ టీమ్ ప్రదర్శనపై ఇప్పుడు తీవ్రంగా చర్చ కొనసాగుతోంది. అయితే జట్టు వైఫల్యానికి కేవలం కెప్టెన్ హార్దిక్ పాండ్యాని మాత్రమే బాధ్యుడిని చేయడం సరికాదని వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్ అభిప్రాయపడ్డారు. సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి స్టార్ ప్లేయర్లు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటున్న వరుస ఓటములపై హార్దిక్ పాండ్యా స్పందిస్తూ.. తన వ్యక్తిగత ఫామ్ మెరుగుపడాల్సిన అవసరం ఉందని నిజాయితీగా అంగీకరించాడు. అయితే ఇయాన్ బిషప్ మాట్లాడుతూ.. "జట్టు ఫెయిల్యూర్ లో ఒక్క వ్యక్తిని బాధ్యుడిని చేయడం తప్పు. కెప్టెన్ దగ్గర ఎన్ని ప్లాన్స్ ఉన్నా, ప్లేయర్లు మైదానంలో రాణించకపోతే ఫలితం ఉండదు. హార్దిక్ వ్యూహాలు మార్చుకోవచ్చు, కానీ అతనికి స్టార్ ప్లేయర్ల సపోర్ట్ చాలా అవసరం" అని అన్నారు. సన్ రైజర్స్ తో జరిగిన గత మ్యాచ్ లో 243 పరుగులు చేసి కూడా కాపాడుకోలేకపోవడం ముంబై బౌలింగ్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ముంబై టీమ్ లో ప్రధాన బలమైన సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ఈ సీజన్ లో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. సూర్యకుమార్ 8 మ్యాచుల్లో కేవలం 162 పరుగులు మాత్రమే చేశాడు, అతని సగటు 20కి పడిపోయింది. ఇక బుమ్రా పరిస్థితి మరీ ఘోరం. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అతనికి అత్యంత కష్టతరమైన సీజన్ అని చెప్పొచ్చు. ఆడిన 8 మ్యాచుల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ప్రపంచ స్థాయి బౌలర్ ఇలాంటి ప్రదర్శన ఇస్తాడని ఎవరూ ఊహించలేదు. టీ20 ప్రపంచకప్ 2026 గెలిచిన తర్వాత బుమ్రా, సూర్య వంటి కీలక ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి దొరకలేదని బిషప్ విశ్లేషించారు. "వరల్డ్ కప్ గెలవడానికి వారు ఎంతో శ్రమించి ఉంటారు. మానసికంగా, శారీరకంగా వారు అలసిపోయి ఉండొచ్చు. నిజానికి బుమ్రా వంటి బౌలర్ కు ఐపీఎల్ కు ముందు తగినంత బ్రేక్ ఇచ్చి ఉంటే బాగుండేది. అప్పుడు అతను కొత్త ఉత్సాహంతో, తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని బరిలోకి దిగేవాడు" అని బిషప్ అభిప్రాయపడ్డారు. ముంబై ఇండియన్స్ ఇప్పుడు అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన ఆరు మ్యాచుల్లోనూ కచ్చితంగా గెలవాల్సిందే. ఒక్క మ్యాచ్ ఓడినా ఇంటికి వెళ్లడం ఖాయం. ఈ పరిస్థితిలో కేవలం హార్దిక్ పాండ్యా వైపు చూడకుండా, జట్టులోని ప్రతి ఆటగాడు బాధ్యత తీసుకుని రాణించాల్సిన సమయం ఆసన్నమైంది. పోలార్డ్, జయవర్ధనే వంటి దిగ్గజాలు కూడా ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు.

# లక్నోలో అన్యాయం జరిగింది.. ముంబైలో అవకాశం వచ్చింది..



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు తుది జట్టులో చోటు దక్కక బెంచ్‌కే పరిమితమైన అర్జున్, ఇప్పుడు తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మరో లీగ్‌లోకి అడుగుపెడుతున్నారు. ముంబై టీ20 లీగ్ ఆడేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్జున్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఐపీఎల్ 2026 సీజన్ ట్రేడింగ్ విండోలో భాగంగా ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి అర్జున్ టెండూల్కర్ మారారు. అయితే లక్నో మేనేజ్‌మెంట్ ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో అర్జున్‌ను తుది జట్టులోకి తీసుకోలేదు. నెట్ ప్రాక్టీస్‌కే పరిమితమవుతున్న అర్జున్, తన టాలెంట్ నిరూపించుకునేందుకు సరైన వేదిక కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ తరుణంలో టీ20 ముంబై లీగ్ నాల్గవ సీజన్ అర్జున్ కెరీర్‌కు కీలకం కానుంది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఏ ఆటగాడైనా 12 నెలల కాలంలో కేవలం ఒకే ఒక గుర్తింపు పొందిన రాష్ట్ర లీగ్‌లో పాల్గొనాలి (ఐపీఎల్ మినహా). అర్జున్ టెండూల్కర్ గతేడాది కాలంలో ఇతర రాష్ట్రాల టీ20 లీగ్‌లలో ఆడలేదు కాబట్టి, ముంబై లీగ్‌లో ఆడేందుకు అతనికి అర్హత లభించింది. వాస్తవానికి అర్జున్ ప్రస్తుతం గోవా తరఫున దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పటికీ, గతంలో ముంబై జట్టుకే ప్రాతినిధ్యం వహించినందున ఈ లీగ్‌లో పాల్గొనేందుకు అనుమతి ఇచ్చారు. ముంబై టీ20 లీగ్‌కు సంబంధించిన వేలం ప్రక్రియ మే 2వ తేదీన జరగనుంది. పురుషుల, మహిళల విభాగాలకు వేర్వేరుగా నిర్వహించే ఈ వేలంలో అర్జున్ టెండూల్కర్ పేరును చేర్చాలని బీసీసీఐ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూన్ నెల మొదటి 15 రోజుల్లో ఈ టోర్నమెంట్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ లీగ్ ప్రారంభం కానుండటం అర్జున్ వంటి యంగ్ ప్లేయర్లకు మంచి ప్రాక్టీస్, అవకాశంగా మారుతుంది. అర్జున్ టెండూల్కర్ ఇటీవల రంజీ ట్రోఫీలో గోవా తరఫున ఆడుతూ నిలకడగా రాణిస్తున్నారు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గానే కాకుండా, అవసరమైనప్పుడు బ్యాట్ తో కూడా మెరుపులు మెరిపించగల కెపాసిటీ అతనికి ఉంది. ఐపీఎల్ లో లక్నో టీమ్ అవకాశం ఇవ్వకపోవడంతో, ముంబై లీగ్ ద్వారా తన సత్తా ఏంటో నిరూపించి, వచ్చే సీజన్ కల్లా టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాలని అర్జున్ భావిస్తున్నారు. సచిన్ వారసుడిగా తన మీద ఉన్న ఒత్తిడిని అధిగమించి ఈ లీగ్‌లో ఎలా రాణిస్తారో చూడాలి.

# వైభవ్ విధ్వంసం చూసి జడుసుకున్న కేఎల్ రాహుల్



ఐపీఎల్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ బుడతడి ఆటతీరు చూసి టీమిండియా స్టార్ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సైతం షాక్ అయ్యారు. తాను కలలో కూడా ఊహించని అద్భుతమిది అంటూ సూర్యవంశీ టాలెంట్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే 43వ మ్యాచ్‌కు ముందు కేఎల్ రాహుల్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వైభవ్ సూర్యవంశీ ప్రపంచ క్రికెట్‌లో విధ్వంసం సృష్టిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో రెండు సెంచరీలు బాదడం అనేది అసాధారణం. నేను ఆ వయసులో ఉన్నప్పుడు కనీసం ఇలాంటి వాటి గురించి కలలో కూడా ఊహించలేదు" అని రాహుల్ కొనియాడారు. వైభవ్ ఇప్పటివరకు ఈ సీజన్‌లో 400 పరుగులు చేయడమే కాకుండా, అత్యధికంగా 37 సిక్సర్లు బాది అందరి దృష్టిని ఆకర్షించాడు. భారతదేశంలో పుట్టుకొస్తున్న యంగ్ టాలెంట్ గురించి రాహుల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో మన దగ్గర సిక్సర్లు కొట్టే ప్లేయర్లు లేరని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ బ్యాటింగ్ చూసి భయపడేవాళ్లమని, కానీ ఇప్పుడు ఐపీఎల్ వల్ల ఆ పరిస్థితి మారిపోయిందని ఆయన అన్నారు. వైభవ్ సూర్యవంశీతో పాటు చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న ఆయుష్ మ్హాత్రే కూడా అద్భుతంగా రాణిస్తున్నాడని రాహుల్ పేర్కొన్నారు. ఈ కుర్రాళ్ళు భయం లేకుండా ఆడుతూ టీ20 క్రికెట్ ఆడే తీరునే మార్చేస్తున్నారని అభినందించారు. తన వ్యక్తిగత లక్ష్యాల గురించి స్పందిస్తూ రాహుల్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. తనకు వ్యక్తిగత రికార్డుల కంటే ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని చెప్పారు. "నాకు పర్సనల్ మైల్‌స్టోన్స్ కంటే ఎంఎస్ ధోనీ గెలిచిన ఐదు ఐపీఎల్ ట్రోఫీల రికార్డును సమం చేయాలని ఉంది. క్రికెట్ అనేది ఒక టీమ్ గేమ్. సక్సెస్‌ఫుల్ టీమ్‌లో భాగం కావడమే నా లక్ష్యం" అని రాహుల్ స్పష్టం చేశారు. కేవలం రన్ మిషన్ లాగా మారడం కాకుండా, ఒక లీడర్‌గా తన జట్టుకు టైటిల్ అందించడమే తన డ్రీమ్ అని ఆయన చెప్పుకొచ్చారు.



# తల్లిదండ్రులు కాబోతున్న నారా రోహిత్, సిరి

టాలీవుడ్ హీరో నారా రోహిత్, ఆయన భార్య, హీరోయిన్ సిరి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారనే వార్త నారా అభిమానుల్లో, సినీ వర్గాల్లో ఎంతో సంతోషాన్ని నింపుతోంది. సినిమాల ఎంపికలో ఎంతో వైవిధ్యం చూపే రోహిత్, ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంలో అత్యంత మధురమైన ఘట్టంలోకి అడుగుపెడుతుండటం విశేషం.నారా రోహిత్, సిరి 'ప్రతినిధి–2' చిత్రంలో కలిసి నటించారు. ఆ సినిమా సమయంలో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారి, పెద్దల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్‌లో వారు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వివాహం జరిగిన ఏడాది లోపే ఈ జంట తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందబోతుండటం విశేషం. సిరి సీమంతం వేడుకకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో, ఈ శుభవార్తపై అధికారికంగా స్పష్టత వచ్చినట్లయింది.నారా రోహిత్ ఒకవైపు వ్యక్తిగత జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, మరోవైపు తన కెరీర్‌లో కూడా బిజీగా ఉన్నారు. గతేడాది 'భైరవం' చిత్రంతో మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమాలో రోహిత్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు. మరోవైపు, తల్లిదండ్రులు కాబోతున్న నారా రోహిత్ దంపతులకు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# 'జెట్లీ' ప్రదర్శనను అడ్డుకోవడం అన్యాయం

## : మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్

ప్రముఖ చిత్ర నిర్మాణ, పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్‌ఎల్‌పీ, తమ తాజా చిత్రం 'జెట్లీ' విడుదల విషయంలో ఎగ్జిబిటర్ల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలంగాణలోని కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్ల వివాదాన్ని అడ్డం పెట్టుకుని, మల్టీప్లెక్స్‌లలో తమ సినిమాను ప్రదర్శించకుండా నిలిపివేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ పార్ట్‌నర్ కెతిరెడ్డి శశిధర్ పేరిట విడుదలైన ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "తెలంగాణలోని కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లలో వీక్లీ రెంటల్, రెవెన్యూ షేరింగ్ నిబంధనల విషయంలో కొంతకాలంగా వివాదం నడుస్తున్న విషయం వాస్తవమే. ఈ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు మా చిత్రాలను ఆ థియేటర్లలో ప్రదర్శించకూడదన్న మీ నిర్ణయాన్ని గౌరవించాం. మా గత చిత్రాల విషయంలోనూ ఇదే విధానం పాటించాం. అయితే, మా కొత్త చిత్రం 'జెట్లీ' విషయంలో మీరు వ్యవహరించిన తీరు ఆమోదయోగ్యంగా లేదు" అని లేఖలో పేర్కొన్నారు."సింగిల్ స్క్రీన్ల వివాదానికి, మల్టీప్లెక్స్‌ల ప్రదర్శనకు ఎలాంటి సంబంధం లేదు. మల్టీప్లెక్స్‌ల నిబంధనలపై మన మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు. అలాంటప్పుడు, సంబంధం లేని ఒక అంశాన్ని కారణంగా చూపి మల్టీప్లెక్స్‌లలో మా సినిమాను అడ్డుకోవడం అన్యాయం. ఇది కేవలం ఒక విభేదంగా కాకుండా, ఉద్దేశపూర్వకంగా మాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంగా కనిపిస్తోంది. ఒక విభాగంలోని నిబంధనలకు అంగీకరింపజేయడానికి, మరో విభాగంలో వ్యాపారాన్ని అడ్డుకోవడం చర్చలనిపించుకోదు. ఇది స్పష్టంగా ఒత్తిడి తంత్రంలా ఉంది" అని శశిధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకమైన చర్యలు తమను తీవ్రంగా నష్టపరుస్తాయని, వ్యాపార సంబంధాల్లో తప్పుడు సంప్రదాయానికి దారితీస్తాయని మైత్రీ అభిప్రాయపడింది. "సింగిల్ స్క్రీన్ల సమస్యపై మొదటి రోజు నుంచి న్యాయబద్ధంగా చర్చించడానికి మేము సిద్ధంగానే ఉన్నాం. అయితే, ఆ చర్చలకు ఇతర వ్యాపార ఒప్పందాలను ప్రభావితం చేయనివ్వకూడదు. దయచేసి ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, తక్షణమే మల్టీప్లెక్స్‌లలో 'జెట్లీ' సినిమా ప్రదర్శనకు అనుమతించాలని కోరుతున్నాం" అని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారం తీవ్రతను అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందించాలని ఎగ్జిబిటర్లను కోరారు.




# సెల్ఫీ ఫోజులతో ఆకట్టుకుంటున్న బుట్ట బొమ్మ!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బుట్ట బొమ్మగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఒక్క హిట్ కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం హిందీలో, తమిళ్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె ఇటు ఇంస్టాగ్రామ్ వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ మరింత ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్ లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిడ్ నైట్ బ్లూ ఎంబ్రాయిడరీ లెహంగా ధరించిన ఈమె.. స్ట్రాప్లెస్ బ్లౌజ్ ధరించి, డైమండ్ చౌకర్ తో.. సహజ సిద్ధమైన స్ట్రెయిట్ హెయిర్ తో తన అద్భుతమైన మేకోవర్ ను పూర్తి చేసింది. వ్యానిటీ మిర్రర్లో సెల్ఫీ ఫోజులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి .ఇదిలా ఉండగా ఈమె హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఇటీవల ఈ సినిమా నుండి విడుదలైన వావ్ పాట ఇప్పటికే లక్షలాది వీక్షణలను దాటి అన్నిచోట్ల ట్రెండింగ్ లో నిలిచింది. బాలీవుడ్ లోనే కాకుండా ఇటు సౌత్ లో కూడా ఈ పాటకు విపరీతమైన రెస్పాన్స్ లభిస్తోంది. ఇందులో ఈమెతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు దిగ్గజ దివంగత నటుడు వినోద్ మెహ్రా కుమారుడైన నటుడు రోహన్ మెహ్రాతో డేటింగ్ చేస్తోందని పుకార్లు సోషల్ మీడియాను కుదిపేస్తున్నాయి. గత కొంతకాలంగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని అయితే ఈ విషయాన్ని మాత్రం బహిరంగంగా ప్రకటించడం లేదని చెప్పవచ్చు. ఇకపోతే వీరు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించకపోయినా ఇద్దరు ముంబైలోనే కలిసి ఉండటం.. పైగా కలిసి వెకేషన్ లకు, పార్టీలకు వెళ్లడం చూసి నెటిజన్స్ వీరిద్దరు నిజంగానే డేటింగ్ లో ఉన్నారనే కామెంట్లు చేస్తున్నారు.



# పాపం చిట్టి.. ఆ పేరే శాపం అయ్యింది!

ద

'జాతిరత్నాలు' సినిమాతో చిట్టిగా తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా. ఈ హైదరాబాదీ అమ్మాయి చూడ్డానికి నార్త్ ముద్దుగుమ్మ అన్నట్లుగా ఉంటుంది. సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో స్ట్రగుల్ అయిన తర్వాత ఫరియా కు జాతిరత్నాలు వంటి మంచి విజయం దక్కింది. ఆ సినిమాతో నవీన్ పొలిశెట్టితో పాటు అందరికీ మంచి పేరు వచ్చింది. దర్శకుడు అనుదీప్ ఏ స్థాయిలో పాపులర్ అయ్యాడో తెలిసిందే. ఆ తర్వాత ఆయన పెద్దగా హిట్‌లు తీయక పోవడంతో ఆయన క్రేజ్ తగ్గుతూ వచ్చింది. ఇక చిట్టి పాత్రతో పాపులర్ అయిన ఫరియా అబ్దుల్లా ఇండస్ట్రీలో ఓ రేంజ్‌లో దూసుకు పోవాలని ఆశించింది. కానీ తెలుగు అమ్మాయి కావడంతో టాలీవుడ్ క్రేజీ హీరోలు ఈమెను దూరం పెడుతున్నారనే వార్తలు వస్తున్నాయి. పైగా ఈ అమ్మడి హైట్ సైతం సమస్యగా మారిందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.ఫరియా గ్లామర్ పాత్రల్లో కనిపించినా, ఇన్‌స్టాగ్రామ్‌లో కాస్త అందాల ఆరబోత చేసినా కూడా తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటుంది. చిట్టి ఇలా ఉందేంటి అంటూ చాలా మంది బాహాటంగానే, ఏకంగా ఆమె టైమ్ లైన్‌కి వెళ్లి మరీ బ్యాడ్ కామెంట్స్ చేస్తున్నారు. ఇతర హీరోయిన్స్ మాదిరి మీరు కాదు అనుకున్నాం. కానీ మేము తప్పు అని నిరూపించారు. మాకు ఈ చిట్టి వద్దు, మీరు చిట్టి మాదిరిగా ఉంటేనే అభిమానిస్తాం అంటూ చాలా మంది ఆమెకు కామెంట్ చేస్తున్నారట. ఈ విషయాన్ని స్వయంగా ఫరియా అబ్దుల్లా చెప్పుకొచ్చింది. ఆమె నటించిన గాయపడ్డ సింహం సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ తన కెరీర్ పట్ల పూర్తి సంతృప్తితో లేనట్లుగా చెప్పింది. తనకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదని కూడా ఆమె బాధ పడుతుంది. అందుకు కారణం తన మొదటి సినిమాలోని పాత్ర అని కూడా ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది.

సోషల్ మీడియాలో చిట్టి ని అభిమానించే వారు చాలా మంది ఉన్నారు. కానీ ఫరియాను హాట్ లుక్ లో చూసేందుకు మాత్రం ఇష్టపడటం లేదు. ప్రేక్షకులు మాత్రమే కాకుండా ఫిల్మ్ మేకర్స్ సైతం ఆమెను గ్లామర్ రోల్స్ లో చూపించేందుకు ఆసక్తి చూపడం లేదు. పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె కూడా అందాల ఆరబోత చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. కానీ ఇండస్ట్రీలో తనను తాను నిరూపించుకునేందుకు గాను అన్ని పాత్రల్లో నటించాలని కోరుకుంటున్నట్లు ఆ ఇంటర్వ్యూలో చెప్పింది. అంతే కాకుండా గ్లామర్ పాత్రలు చేయడం ద్వారా





# 'పెద్ది' సినిమా అప్డేట్..

## షూటింగ్ పూర్తయినట్లు తెలిపిన రత్నవేలు

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్ పూర్తయింది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ చిత్రం చిత్రీకరణ ముగిసినట్లు సినిమాటోగ్రాఫర్ రత్నవేలు ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో రామ్ చరణ్ తో తనకున్న అనుబంధాన్ని పంచుకుంటూ ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు. "పెద్ది సినిమా షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా కోసం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి చేసిన ఈ ప్రయాణం ఎప్పటికీ మరువలేనిది. ఆయనతో కలిసి పనిచేయడం నిజంగా ఒక ప్రత్యేక అనుభవం" అని రత్నవేలు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.రామ్ చరణ్ నటనను, వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ.. "తెరపై అద్భుతమైన నటనతో అదరగొట్టే ఆయన, తెర వెనుక ఒక గొప్ప స్నేహితుడు. మేమిద్దరం కలిసి సృష్టించుకున్న ఈ జ్ఞాపకాలకు ఎంతో కృతజ్ఞుడిని" అని రాసుకొచ్చారు. రత్నవేలు పోస్ట్ తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ప్రస్తుతం టాలీవుడ్లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'పెద్ది' ఒకటి కాగా, తాజా అప్డేట్ తో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. చిత్రీకరణ పూర్తికావడంతో త్వరలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగవంతం కానున్నాయి.

# క్రమశిక్షణ లేదు.. ఒళ్లు బలిసి సినిమాలు తీస్తున్నారు: రవిబాబు

టాలీవుడ్ నటుడు, దర్శకుడు రవిబాబు తన తాజా చిత్రం 'రేజర్' విడుదల సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పరిశ్రమలో పెను సంచలనంగా మారాయి. మే 8న తన తండ్రి చలపతిరావు జయంతి సందర్భంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న తరుణంలో, ఆయన చేసిన విమర్శలు చర్చనీయాంశమయ్యాయి.

ప్రస్తుత సినిమా నిర్మాణ విధానంపై రవిబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో క్రమశిక్షణ కరవైందని ఆయన ఆరోపించారు. గతంలో ఫిల్మ్ (రీల్) మీద షూటింగ్ చేసేటప్పుడు ప్రతి అడుగు ఎంతో ఖరీదైనదని, అందుకే నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో అంకితభావంతో పనిచేసేవారని రవిబాబు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అంతా డిజిటల్ కావడంతో బాధ్యతారాహిత్యం పెరిగిందని ఆయన మండిపడ్డారు.

"ఇప్పుడు చిప్ తీయడం, డేటా తుడిచేయడం సులభమైపోయింది. దీనివల్ల సమయానికి, డబ్బుకి విలువ లేకుండా పోయింది. సరైన ప్రొడక్షన్ ప్లానింగ్ ఉండటం లేదు. నిజం చెప్పాలంటే, ఇప్పుడు సినిమాలు తీసేవాళ్ళు ఒళ్ళు బలిసి తీస్తున్నారు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.

రవిబాబు వాడిన 'ఒళ్ళు బలిసి' అనే పదంపై సోషల్ మీడియాలో యుద్ధం మొదలైంది. నేటి తరం స్టార్ హీరోలను, టెక్నీషియన్లను ఉద్దేశించి ఇలాంటి పదజాలం వాడటం సరికాదని పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'రేజర్' సినిమాను బహిష్కరించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి.మరోవైపు, రవిబాబు వ్యాఖ్యల్లో వాస్తవం ఉందని కొందరు సమర్థిస్తున్నారు. విచ్చలవిడిగా బడ్జెట్ పెంచేస్తూ, క్రమశిక్షణ లేకుండా షూటింగ్‌లు చేయడం వల్ల నిర్మాతలు రోడ్డున పడుతున్నారని, ఆయన అన్నది పచ్చి నిజమని వారు వాదిస్తున్నారు.



Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888